వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 29 మే 2023

నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

- ఎస్సై రహీముల్లా

కలికిరి, మే 28, ప్రభాతవార్త:

కలికిరి మండలంలో నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టి శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని కలికిరి ఎస్సై రహీముల్లా పేర్కొ న్నారు. కలికిరి ఎస్సైగా రహీముల్లా బాధ్య త లు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండలంలోని ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా నేరుగా తనను సంప్రదిం చవచ్చన్నారు. సమస్యలు వెంటనే పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని ఎస్సై పేర్కొన్నారు. మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్యల పరి ష్కారా నికి చోరీల నియంత్రణకు ప్రజలు పోలీసులకు సహకరించా లని ఎస్సై కోరారు. గ్రామాల్లో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగితే 9440796746 నంబరు కు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్సై పేర్కొన్నారు.

నగరిగుట్టలో కార్డెన్ సర్చ్ ఆపరేషన్

పులివెందుల రూరల్, మే 28, ప్రభాతవార్త :

అసాంఘిక శక్తులు, కేటుగాళ్లపై ఉక్కు పాదం మోపుతూ ప్రజలను చైతన్య పరిచేందుకు పులివెందుల పోలీసులు ఆదివారం పట్ట ణంలోని నగరిగుట్టలో కార్డెన్ సెర్చ్ కార్యక్రమాలు నిర్వహిం చారు. పులివెందుల ప్రాంతంలో చిన్నపాటి సమస్యలపై కత్తులతో, తుపాకీలతో దాడులకు పాల్పడే సంఘటనలు చోటు చేసుకుంటు న్నాయి. ఇందులో భాగంగా పోలీసులు ప్రజలకు చైతన్యం కలిగించారు. కవ్వింపులకు పాల్పడకుండా ప్రశాంతంగా జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వినోద్‌కుమార్, అర్బన్ సీఐ రాజు, రూరల్ సీఐ మద్దిలేటి, ఎస్సైలు పాల్గొన్నారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం 16 మంది అరెస్టు

రెండు ఘటనల్లో సుమారు రూ. 40 లక్షలు ఎర్రచందనం స్వాధీనం

మైదుకూరు, రాజంపేట అర్బన్, మే 28 ప్రభాతవార్త :

కడప జిల్లాలోని మైదుకూరు, అన్నమయ్య జిల్లా తుమ్మలబైలు ప్రాంతంలో 23 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని 16 మందిని టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. డిఐజి సెంథిల్ కుమార్ ఆదేశాల మేరకు డిఎస్పీలు మురళీధర్, చెంచుబాబు పర్యవేక్షణలో రెండు టీమ్‌లు శనివారం రాత్రి నుంచి కూంబింగ్ చేపట్టారు. డిఎస్పీలు మురళీధర్, చెంచుబాబు మాట్లాడుతూ ఆర్.ఐ. చిరంజీవికి చెందిన ఆర్ఎస్ఐ నరేష్ బృందం కడప సబ్ కంట్రోల్ నుంచి సిఎల్ బావి బేస్ క్యాంపు చేరుకుని అగ్నిగుండాల మీదుగా తిప్పిరెడ్డిపల్లి చేరుకున్నారని తెలిపారు. అక్కడ నుంచి జోరగొడ్లు ప్రాంతానికి ఉదయం 6 గంటల సమయానికి చేరుకొగా కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకొని వస్తూ కనిపించారు. వారిని చుట్టుముట్టి 14 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి 17 ఎర్రచందనం దుంగలు, ఒక లగేజీ ఆటో, రెండు మోటారు సైకిళ్లు, 13 పిడిలేని ఇనుపగొడ్డళ్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టుయిన వారిలో అనంతపురం జిల్లా కదిరికి చెందిన మేకల నాగ మల్లప్ప నాయుడు (47), కడప జిల్లా ఖాజీపేటకు చెందిన ఇడగొట్టు నగేస్ (54), మైదుకూరుకు చెందిన ఇడగొట్టు నాగేశ్వర రావు (32), ఇడగొట్టు శ్రీనివాసులు (57), బ్రహ్మంగారి మఠానికి చెందిన దేవల్ల సుబ్బరాయుడు (39), చాపాడుకు చెందిన తమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య (34) శ్రీపతి ప్రీదిపాల్ (21), రామరాజశేఖర్ (34), శ్రీరామ జాస్వా (25), ప్రొద్దుటూరు టౌన్‌కు చెందిన మామిళ్ల నాగేంద్ర (25), ఇల్లూరు వినోద్ (20), కడప టౌన్‌కు చెందిన మల్లెలబోయిన వెంకటేశ (46), అనంతపురం జిల్లా కుంట మండలానికి చెందిన దండి సూరి (32), సత్యసాయి జిల్లా గాలంపేటకు చెందిన మొలకల శేషాద్రి (37) ఉన్నారు. అదే విధంగా ఆర్.ఐ. సురేష్ కుమార్ రెడ్డి టీమ్‌కు చెందిన లింగాధ్ సానిపాయి బేస్ క్యాంపు నుంచి పొ ంతరేవల మీదుగా కూంబింగ్ చేస్తుండగా, అన్నమయ్య జిల్లా రాజంపేట రేంజిలోని తుమ్మలబైలు చేరుకొని చిప్పగొందిదోన వద్దకు రాగా, అక్కడ కొందరు ఎర్రచందనం దుంగలు మోసుకొని వస్తూ కనిపించారు. వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, కొందరు పారిపోగా, ఇద్దరిని పట్టుకున్నారు. వీరి నుంచి 6 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీరిని తమిళనాడు తిరువన్నామలై జిల్లా జమునామత్తూరుకు చెందిన శివరాజ (30), శివమణి (45)గా గుర్తించారు. మొత్తం 23 ఎ ర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోగా, వీటి విలువ రూ. 40 లక్షలు ఉంటుందని డిఎస్పీలు తెలిపారు. ఈ కేసులను బాలకృష్ణ, సి.ఐ., మోహన్ నాయక్ ఎస్.ఐ.లు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు పెట్రోల్ ట్యాంకులో పడి ముగ్గురు మృతి

- రిస్క్ టీం, పోలీసులు శ్రమించినా ఫలితం లేదు

రాయచోటి, మే 28ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం జాతీయ రహదారిలో ఉన్న బషీర్ ఖాన్ పెట్రోల్ పంపులో పెట్రోల్ ట్యాంక్ క్లీన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ముగ్గురు పడి మృతి చెందారు. హిందుస్థాన్ పెట్రోలియం లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం పెట్రోల్ బ్యాంక్ క్లీన్ చేయడానికి కడప నుంచి ముగ్గురిని ఇక్కడికి పంపడం జరిగింది. ఈ క్రమంలో ఒక వ్యక్తి కిందికి దిగి క్లీన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ట్యాంక్‌లో పడిపోవడం జరిగింది. అనంతరం అతన్ని కాపాడే క్రమంలో మిగతా ఇద్దరు పడిపోయారు. అగ్నిమాపక దళం, పోలీసులు శ్రమించి ఒకరిని పైకి లాటి హుటాహుటిన ఆస్పత్రికి పంపడం జరిగింది.అతను కూడా ఆస ్పత్రిలో చికిత్స పందుతూ మృతి చెందడం జరిగింది. రెస్క్యూ టీమ్, పోలీసులు శ్రమించి మిగతా ఇద్దరిని బయటకు తీసినా వారు కూడా మృతి చెందడం జరిగింది. ఈ సంఘటనపై బషీర్ ఖాన్ పెట్రోల్ బంక్ యాజమాన్యం తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్టు పోలీసులు తెలిపారు.

ప్రాణాన్ని లెక్కచేయకుండా మృతదేహాలను బయటకు తీసిన మీసాల ఆనంద్ :

పెట్రోల్ ట్యాంక్‌లో మరణించిన మృతదేహాలను సంబేపల్లి మండల దుద్యాల గ్రామం కొండ కింద హరిజనవాడకు చెందిన మీసాల ఆనంద్ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పెట్రోల్ ట్యాంకర్‌లోకి దిగి శవాలను బయటికి తెచ్చారు. లోపలికి వెళ్లిన ఆనంద్ ఊపిరాడి నప్పుడు బయటకు వచ్చి ఆక్సిజన్ పెట్టుకొని మళ్లీ ట్యాం కర్లోకి సాహస వీరుడుగా ప్రజల మన్ననలు పొందారు. సహాయ చర్యల్లో జిల్లా అగ్నిమాపక అధికారి అనిల్‌కుమార్, రాయచోటి ఫైల్ ్ ఆఫీసర్ ఎం. వెంకటరామిరెడ్డి, రాజంపేట ఫైర్ ఆఫీసర్ శివశంకర్‌రెడ్డి, ఆన ంద్ (ఫైర్ మాన్), కె. రాంబాబు (లీడింగ్ ఫైర్‌మాన్), అర్బన్ సిఐ సుధాకర్‌రెడ్డి, ఎస్ఐ నరసింహారెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ రఫీలు

రైతన్నలకు కొండంత అండగా

వైఎస్సార్ రైతు భరోసా

- ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి, మే 28ప్రభాతవార్త:

రైతులకు కొండంత అండగా వైఎస్సార్ రైతు భరోసా నిలుస్తోం దని వైఎస్సార్ సిపి రాయచోటి అన్న మయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ముందు ప్లీనరీలో వైఎస్. జగన్‌మో హన్‌రెడ్డి వ్యవసాయానికి దన్నుగా ఉండేందుకు తన మ్యానిఫెస్టోలో పెట్టుబడి నిధికింద నాలుగు సంవ త్సరాలకు ఏటా ప్రతి రైతుకు రూ. 12,500 చొప్పున రూ.50 వేలు అందిస్తామని హామీ ఇచ్చారని, ఎన్ని కలు అయిన తరువాత రైతు సంక్షే మం దృష్ట్యా రూ.12,500, రూ.13500 చేసి ఐదేళ్ల పాటు అందించాలని నిర్ణ యించారన్నారు. ఏటా రూ.13,500 చొప్పున ఐదేళ్లపాటుకు గాను రూ. 67, 500ను అందించేందుకు శ్రీకారం చుట్టారన్నారు. అలాగే ఈ ఖరీఫ్‌లో ఏ పంట వేసినా రైతులు మంచి లాభాలు అర్జించాలని దేవున్ని ప్రార్థిస్తున్నామన్నారు. రైతులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియజేశారు. వరుసగా ఐదో సంవత్సరం ఖరీఫ్ మొదలవకముందే పెట్టుబడి నిధి కింద నిధులు విడుదల చేస్తున్న సిఎం జగన్‌కు శ్రీకాంత్‌రెడ్డి నియోజకవర్గ రైతన్నల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డ్వాక్రాలో ఉన్న మహిళలకు రుణాలు మూడు మూడు విడతలు మాపీ సొమ్ము అందిందన్నారు. రూ.60 ఏళ్లు దాటిన వృద్ధులకు పెన్షన్ రూపంలో మేలు జరుగుతోందని తెలిపారు.

స్నేహితునికోసం ఎదురు చూస్తూ అనంత లోకాలకు

- ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీకొని ఇద్దరు దుర్మరణం

కడప క్రైం, మే 28, ప్రభాతవార్త:

రిమ్స్ పోలీసు స్టేషన్ పరిధిలో ఆదివారం ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. కడప నుంచి రిమ్స్ ఆసుపత్రికి వెళ్లే ప్రధాన రహదారిలో ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీకొంది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంలో వెళ్తున్న చెన్నూరు మం డలం చిన్నమాచుపల్లెకు చెందిన యాకోబ్(35), కడప నగ రం కాగితాలపెంటకు చెందిన షేక్ ముబారక్(24)లు ఈ ప్రమాదంలో మృత్యువాత పడ్డారు. యాకోబ్ సోదరి అనారో గ్యంతో రిమ్స్‌లో చేరింది. అయితే ఆదివారం ముబారక్ తన స్నేహితునితో కలిసి తన చెల్లెని చూసేందుకు వెళ్లారు. అక్క డి నుంచి తిరిగి వస్తుండగా ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద మరో స్నేహితుని కోసం వాహనం నిలిపి ఎదురు చూస్తుండగా రి మ్స్ వైపు నుంచి మట్టితో కడపకు వస్తున్న టిప్పర్ శివానం దపురం సమీపంలోని పురుగుల ఫ్యాక్టరీ వద్ద ఆగిన ఉన్న ద్వి చక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో యాకోబ్, ముబారక్‌లు అక్కడికక్కడే మృతి చెందారు. ముబారక్ శరీర భాగం పొట్ట, కాళ్లు నుజ్జు నుజ్జు అయ్యాయి. దీంతో వారు విగతజీవుగా పడడంతో చూపరులను కంటతడి పెట్టించింది. యాకోబ్, ముబారక్‌లు వృత్తి రీత్యా లారీ డ్రైవర్లుగా పని చేస్తున్నారు సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. సమాచారం తెలుసుకున్న రిమ్స్ పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాలను శవ పరీక్షనిమిత్తం రిమ్స్‌కు తరలించారు. డ్రైవరును అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు. కాగా స్నేహితుని కోసం ఎదురుచూస్తూ కేవలం నిమిషాల వ్యవధిలోనే ఈ ఇద్దరు యువకులు మృతి చెంది అనంతలోకాలకు వెళ్లిన ఘటన ఆదివాటరం కడప నగరంలో తీవ్ర విషాధాన్ని నింపింది.

కొండ ఎక్కే ముందు కష్టాలు పడుతున్న పర్యాటకులు

- టోల్‌గేట్‌లో అధిక వసూళ్లు - తరచూ గొడవలే..

బి.కొత్తకోట, మే 28, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఏకైక వేసవి విడిది కేంద్రమైన హార్సి లీహిల్స్‌కు వెళ్లే పర్యాటకులకు ఆదిలోనే జేబుకు చిల్లు పడు తోంది. దీంతో కొండ ఎక్కే ముందే కష్టాలు పడాల అనుకుం టుండడం చర్చనీయాంశంగా మారింది. పర్యాటకులకు మొ దటే నిరాశ ఎదురవుతోంది. ప్రఖ్యాత పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌కు మన జిల్లా నుంచే కాక మన రాష్ట్రం, ఇతర రాష్ట్రాల నుంచి, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులు సైతం వస్తుంటారు. వేసవి కాలంలో అయితే పర్యాటకులు భారీగా వసస్తుంటారు. వారాంతపు రోజుల్లో అయితే ఈ సంఖ్య మరీ అధికంగా ఉంటుంది. హార్సిలీ హిల్స్ టౌన్‌షిప్ కమిటీ ఆధ్వర్యంలో కొండ కింద టోల్‌గేట్ ఏర్పాటు చేశారు. ఈ టోల్‌గేట్‌లో పర్యాటకుల వాహనాల నుంచి రెండు సంవత్సరాలకు ఒక సారి వేలం పాటలు నిర్వహిస్తారు. టోల్‌గేట్‌ను వేలం పాటలో ఊరికి చెందిన వారు దక్కించు కున్నారు. హార్సిలీహిల్స్‌కు వెళ్లే ద్విచక్ర వాహనాలకు, కార్లకు, బస్సులు, లారీలకు ఇంత చొప్పున రుసుము నిర్ణయించారు. అయితే టోల్‌గేట్‌లో ప్రస్తుతం పని చేస్తున్న సిబ్బంది పర్యాటకుల నుంచి ఇష్టానుసారం వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తరచూ పర్యాటకులకు గోల్‌గేట్ సిబ్బందికి ఈ విషయంపై గొడవలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. పర్యాట కులతో పద్ధతిగా మర్యాదపూర్వకంగా మాట్లాడాల్సిన టోల్ గేట్ సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని నిర్ణీత రుసుము కన్నా అధికంగా వసూలు చేస్తూ పర్యాటకులను ఇబ్బంది పెడుతున్నారని పలువురు పర్యాటకులు వాపోతున్నారు. కొండకు ఘాట్ రోడ్డులో ప్రశాంతంగా సాగించి కొడపై ప్రకృతి అందాలను తిలకించి ఉత్సాహంగా గడపాలని ఎంతో ఆశతో వచ్చే పర్యాటకులకు ఆదిలోనే నిరుత్సాహానికి గురి చేస్తున్నారు. కొండపైకి వెళ్లే స్థానికులకు మీడియా ప్రతినిధులకు టోల్‌గేట్ రుసుమును మినహా యించారు. అయితే టోల్‌గేట్ సిబ్బంది స్థానికులను, మీడి యా ప్రతినిధులను కూడా టోల్‌గేట్ రుసుము కట్టాలని వేధి స్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. టోల్‌గేట్ సిబ్బంది తీరుపై ఆదివారం హార్సిలీహిల్స్ టౌన్‌షిప్ కమిటీ ఛైర్మన్ మదనపల్లి ఆర్డీవో మురళీకి పలువురు ఫిర్యాదు చేశారు. దురుసుగా వ్యవహరిస్తున్న టోల్‌గేట్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

భారీ వాహనాలలో ఇసుక అక్రమంగా రవాణా

- పట్టించుకొని రెవెన్యూ, పోలీసు అధికారులు

అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్లు, లారీలు

రామాపురం, మే 28ప్రభాతవార్త:

కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం హాసనపురం పంచాయతీ పరిధిలోని పాలన్నాగారిపల్లి సమీపంలో ఉన్న మా మిడితోట అనుకొని ఉన్న వంకనందు హిటాచీలు, జెసిబిలలో టిప్పర్లు, ట్రాక్టర్లకు ఎత్తి ఇసుకను మామిడి తోటలో భారీగా నిలువ ఉంచారు. ఆ నిలువ ఉంచిన ఇసుకను అక్రమంగా, భారీగా వాహనాలు టిప్పర్ల ద్వారా రాత్రి సమయంలోనూ, సెలవు దినాల్లోనూ అక్రమంగా ఇసుకను బెంగళూరు, చెన్నై, ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. రహదారికి 500 మీటర్లు దూరంలోని మామిడి తోట ఉంది. అక్కడే ఇసుకను నిల్వ ఉంది. పెద్ద పెద్ద వాహనాలు, టిప్పర్లు, లారీలలో అక్ర మంగా ఇసుకను రవాణా చేస్తున్న అధికారులు రెవెన్యూ, పోలీసు అధికారులు పట్టించుకోలేదని చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. సామాన్యుడు ఇల్లు కట్టుకోవాలంటే ప్రభుత్వ అధికారుల పర్మి షన్ కావాలని, పెద్ద నాయకులకు అయితే పర్మిషన్ లేకుండా రాత్రికి రాత్రే అక్ర మంగా రవాణా చేసుకున్న అధికారులు మాత్రం పట్టించుకోరని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇసుక అక్రమణకు పాల్పడుతూ కొందరు నాయకులు అక్రమంగా డబ్బులు సంపాదించుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత జిల్లా అధికారులు చర్యలు తీసుకొని అక్రమంగా ఇసుక రవాణా చేస్తు న్న వారిపై చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

దళితుల పంట పొలాలకు

లింక్ రోడ్లు ఏర్పాటు చేయండి

పండిన పంట మార్కెట్‌కు చేరేలా చర్యలు చూపండి

- వేసవిలో దుమ్ము ధూళి శీతాకాలంలో బురద మయం అవుతున్న రోడ్లు..

-ఓబులవారిపల్లె, మే 28, ప్రభాతవార్త:

స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు పూర్తవు తున్నా దళితుల అభివృద్ధి అంతంత మాత్రమే ఉంది. అటు పాలకులు, ఇటు రైతు నాయకులు నిర్లక్ష్యం వహి స్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఓబులవారిపల్లె మండలం జీవీ పురం దళిత గ్రామంలో దాదాపు వంద కుటుంబాలున్నాయి. అయితే ప్రతి ఒక్క కుటుం బానికి గత 30 సంవత్సరాల క్రితం కుటుంబానికి మూడు ఎకరాల చొప్పున ప్రభుత్వం భూమి జీవనోపాధి కోసం వ్యవసాయం చేసుకొని జీవించాలనే సదుద్దేశంతో భూములు పంపిణీ చేశారు. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎటువంటి లింకు రోడ్డు లేకున్నా మట్టి రోడ్లు దర్శనం ఇవ్వడంతో ఒక పక్క శుద్ధ లారీలు అదే రోడ్డుపై వెళ్లడంతో వేసవి కాలం దుమ్ము, ధూళి, శీతాకాలంలో వర్షం వచ్చినప్పుడు బురదతో కూడిన మట్టి రోడ్లుపై నడవాలన్నా, వాహనాలు వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పంట పొలాలు దాదాపు 800 ఎకరాలు ఉన్నాయని ఈ లింకు రోడ్లు నూకన పల్లికి వెళ్తున్న తారు రోడ్డుకు జీవీపురం ఎస్టీ కాలనీలకు అనుసంధానం చేస్తే దళిత రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుంది. అధికారులు స్పం దించి తారు రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

ఆరుష్ కుమార్ రెడ్డికి ఆల్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ ప్రశంసా పత్రం

ఆల్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ ప్రశంసా పత్రం అందుకున్న ఆరుష్ కుమార్ రెడ్డి.

బద్వేలు అర్బన్, మే 28 ప్రభాతవార్త :

బద్వేలు నియోజకవర ్గం అట్లూరు మండలం మన్యంవా రిపల్లె గ్రామానికి చెందిన కత్తెరపల్లె నాగార్జున రెడ్డి, సతీమణి మౌనిక ల కుమారుడు ఆరుష్ కుమార్ రెడ్డికి ఇటీవల ఇండి యా బుక్ ఆఫ్ రికార్డు నుండి ప్రశంసా పత్రం పొందాడు. 4 సంవత్సరాల ఈ బాలుడు 52 కార్ల లోగోలను, 45 దేశా ల జెండాలను, 12 రకాల కీటకాలను, 8 సముద్ర జంతువు లను, 30 మంది సంఘ నాయకులను, 14 శరీర భాగాల ను, 23 రకాల పండ్లను, 15 మంది స్వతంత్ర్య సమరయో ధులను, ప్రపంచంలోని 7 వింతలను గుర్తించడంతో పాటు 15 జాతీయ చిహ్నాలను, 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిక ప్రాంతాల రాజధానుల పేర్లను చకచకా గుర్తించి చెప్పడంతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తించి ఇటీవల కత్తెరపల్లె ఆరుష్ కుమార్ రెడ్డి ప్రశంసా పత్రాన్ని అందుకోవడం పట్ల పలువురు ఆ బుడతడిని అభినందించారు. అతి చిన్న వయ సులోనే ఆరుష్ కుమార్ రెడ్డి ఆల్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ ప్రశంసా పత్రం అందుకోవడం పట్ల పలువురు నాయకులు, అట్లూరు మండల వాసులు ఆ చిన్నారిని అభినందిస్తూ భవి ష్యత్తులో ఇటువంటి రికార్డులు మరనెన్నో సాధిస్తూ ముం

ఏటీఎంలు మార్చి దొంగతనాలకు పాల్పడే ముద్దాయి అరెస్ట్

- 27 గ్రాములు బంగారు, రూ.లక్ష నగదు, ఒక ద్విచక్ర వాహనం, 24 ఏటీఎం కార్డులు స్వాధీనం

కడప క్రైం, మే 28, ప్రభాతవార్త:

ఏటీఎంల వద్ద డబ్బు డ్రా చేసుకోవడానికి వస్తున్న అమాయకులను బురిడీ కొట్టించి వారి ఏటీఎం కార్డులు చోరీ చేసి వారి ఖాతాల నుంచి నగదు దోచుకుంటున్న ముద్దాయిని వన్‌టౌన్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. అనంతపురం జిల్లా ఎనుగుండ్ల తాండా తనకల్లుకు చెందిన కుర్రా శ్రీకాంత్‌నాయక్ అనే దొంగను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 27 గ్రాములు బంగారు, రూ.లక్ష నగదు, ఒక ద్విచక్ర వాహనం, 24 ఏటీఎం కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ తెలిపారు. డీఎస్పీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గత కొద్ది రోజులుగా ఏటీఎంల వద్ద డబ్బులను డ్రా చేసుకొనే అమాయకులను బురిడీ కొట్టించి వారి ఏటీఎం కార్డులకు తన వద్ద ఉన్న ఏటీఎం కార్డులను మార్చి వేసి వారి ఖాతాలో డబ్బు డ్రా చేసుకొని మోసం చేస్తున్న సూత్రధారిని ఎస్సీ ఆదేశాల మేరకు తన పర్యవేక్షణలో వన్‌టౌన్ సీఐ నాగరాజు, ఏఎస్సైలు మల్లయ్య, శ్రీను, హెడ్‌కానిస్టేబుల్ ప్రసాద్, కానిస్టేబుళ్లు నారాయణరెడ్డి, ఖాదర్, శ్రీధర్‌లు అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించినట్లు డీఎస్పీ తెలిపారు. పట్టుబడిన ముద్దాయి కడప, ప్రొద్దుటూరు, అనంతపురం, నెల్లూరు తదితర ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు తమ విచారణలో వెల్లడైందన్నారు. అరెస్టు చేయడంలో కృషి చేసిన సిబ్బందిని అభినందించడంతో పాటు వారికి రివార్డులు కూడా డీఎస్పీ అందించారు. విలేకరుల సమావేశంలో సీఐలు, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకులకు ముద్దు... మార్కెట్‌లో వద్దు

ఇది రూ.2000 వేల నోటు దుస్థితి

రాజంపేట, మే 28 ప్రభాతవార్త :

ప్రభుత్వ, ప్రయివేట్, బ్యాంకులన్నీ రూ 2000వేల రూపాయల బ్యాంక్ నోట్లను బ్యాంకులు అన్నీ చెల్లు బాటు అవుతాయని ఎంతో ముద్దుగా తీసుకుంటుంటే, మార్కెట్ లో మాత్రం ఈ నోట్లు చెల్లావని వద్దని తిరస్కరిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి సందేహం లేకుండా రెండు వేల రూపాయల నోట్లను తీసుకోవచ్చని ఈనోట్లు ఈ ఏడాది సెప్టెంబర్ 30, వ తేది వరకు అందరూ, అన్ని వ్యాపారులు, రైళ్లు, బస్సు లలోనూ తీసుకోవాలని రెండు వేల నోటు చెల్లు బాటు అవుతుందని ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన జి. ఓ. ను మే నెల 23, న జారీ చేసింది. నాటినుంచి దేశంలో ని అన్ని రకాల బ్యాంకులు రెండు వేల రూపాయల నోట్లను తీసుకుంటున్నా యి. అయితే బ్యాంకుల షరతులు నోట్ల మార్పిడి అయితే ఆ ధార్ కార్డు ద్వారా రోజుకు రూ.20,000, వేలు మాత్రం పొం దొచ్చు, అదే అకౌంట్లో డిపాజిట్ అయితే ఎన్ని లక్షలు అయి నా వేసుకోవచ్చని జి. ఓ. ఇచ్చింది. ఇదే విధంగా ప్రజలు అవ సరం కోసం రెండు వేల రూపాయల నోటును అందరూ అన్ని చోట్ల, అన్ని వేళల తీసుకోవాలని చెప్పి అప్రకారం అక్టోబర్ 30వరకు రూ.2000ల నోట్లు చెల్లుతాయని, చెల్లుబాటులో ఉంటాయని ప్రభుత్వం పక్కాగా ఏమేరకు ఈ ఏడాది మే 23న జి. వో. విడుదల చేసింది. అయితే ఈ జి. వో. ను బాం కులు ముద్దుగా ఆచరిస్తే, మార్కెట్లో మందికి, వ్యాపారులు, మొండిగా వద్దని చెల్లవని తిరస్కరిస్తున్నారు.దీంతో సమా జంలో మారుమూల పల్లెటూరు ప్రజలు మొదలు కొని పెద్ద, పెద్ద నగరాలు, పట్టణ ప్రజలు రెండు వేల రూపాయల నోట్ల తో తీవ్రంగా ఇబ్బందు లు పడుతున్నారు. మరీ దారుణం ఏమంటే ఈనోట్లను ఆర్. టి. సి. బస్సులోను, రైళ్లలో కూడా తీసుకోకుండా వ్యతిరేకించి చెల్లదని తిరస్కరించి, ప్రయానికులను దింపిన దాకలాలు ఎన్నో, పెట్రోల్, డీజల్ బంకులలో అయితే బంగపడి బ్రతిమలాడిన చెల్లదని దబాయిస్తున్నారు. కొన్ని చోట్ల ఏదిరిస్తే పెట్రోల్, డీజిల్ బంకుల యజమానులు గొడవలకు దిగి చిన్న చితక వాహన దారుల పై చేయి చేసుకున్న సందర్భలు కూడా లేక పోలేదు. సమాజంలో ఏమిలేకున్న డబ్బులు వుంటే చాలనే పరిస్థితులో దేశంలో చేలామని అవుతూ, కావాల్సిన అతి పెద్ద కరెన్సీ ?2000వేల నోటును తిరస్కరించడం అంటే ఇంత కంటే దౌర్భాగ్యం, దారుణం ఎక్కడ వినుండం, అసలు చూసివుండం. మరి అలాంటి పరిస్థితి ని మన ప్రాంతాలలో బస్సులు, రైళ్ళ లోను ప్రజల్లోను, వ్యాపారులోనూ ప్రతి నిత్యం ఎదుర్కొని చూస్తూ అనుభవించడం అన్నది గమనార్హం. ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి జి. వో. సమయం వరకు అన్ని చోట్ల 2000వేల నోట్లు చెల్లేవిధంగా చర్యలు తీసుకొని ప్రజల అవసరాలను తీర్చాలని కోరుకుంటున్నారు.

గ్రామదేవత పైనా... ఆదిపత్యమేనా?

వార్త IVవ పేజీలో

కురబ సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నికలు ఏకగ్రీవం

మదనపల్లె, మే 28 ప్రభాతవార్త :

కురబ, కురుమ జిల్లా కార్యవర్గ ఎన్నికలు ఆదివారం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా జరిగాయి. తిరుపతి జిల్లా కార్యవర్గం అధ్యక్షులుగా మంగిడి రెడ్డప్ప, ప్రధానకార్యదర్శిగా రాచకొండ రమేష్, కార్యదర్శిగా కె.నరిసింహులు, ఉపాధ్యక్షులుగా శంకరయ్య, రఘురామ్, యూత్ కమిటీ అధ్యక్షులుగా రుయా మల్లి, ప్రధాన కార్యదర్శిగా రవీంద్ర, కార్యదర్శిగా పురుషోత్తం, వెంకట మరణ, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, రాజు, రెడ్డిశేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ కురబలు అందరూ ఐక్యతగా ఉండి హక్కులను సాధించడానికి కృషి చేయాలన్నారు.

గంటా నరహరిని అభినందించిన చంద్రబాబు

మదనపల్లె, మే 28 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ రాజంపేట ఎంపి అభ్యర్థి గంటా నరహరిని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శాలువ కప్పి అభినందించారు. రాజమహేంద్రవరంలో జరుగుతున్న మహానాడులో నరహరిని చంద్రబాబు అభినందించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ సంక్షేమ నిధికి విరాళంగా రూ.25లక్షల అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను చంద్రబాబునాయుడు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పని చేసి తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు.

ఉచిత శిక్షణా తరగతులు ముగింపు సభ

మదనపల్లెక్రైం, మే 28 ప్రభాతవార్త :

ఏబివిపి ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీస్ తరగతులు ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రముఖ ఆంజినేయ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబివిపి గత 70 సంవత్సరాలుగా సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తోందని తెలిపారు. సంభాగ్ సంఘటన కార్యదర్శి చిన్నా శ్రీరామ్ మాట్లాడుతూ విద్యార్థి పరిషత్ విద్యార్థుల్లో దేశభక్తి భావాలను నింపుతూ వ్యక్తి నిర్మాణం జాతీయ పునర్నిర్మాణం సాధ్యం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఏపియుఎస్ జిల్లా అధ్యక్షులు రమణా రెడ్డి, ఆర్ఎస్ఎస్ సంపర్గ్ ప్రముఖ్, జనార్థన్, రాష్ట్ర వర్కింగ్ కమిటీమెంబర్ సాయితేష్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

వీరపునాయునిపల్లె, మే 28, ప్రభాతవార్త

వీరపునాయునిపల్లెలోని జీవీఎంపీ ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో 1982 ఏడాదికి సంబంధించి పూర్వ విద్యార్థులు ఆదివారం సమావేశం అయ్యారు. సమావేశంలో కళాశాలకు ఎందిన రిటైర్డ్ ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు. కళాశాల కరస్పాండెంట్, రిటైర్డ్ ప్రిన్సిపల్ ఎన్.ప్రభాకర్‌రెడ్డిని పూర్వ విద్యార్థులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులను కలుసుకునే సందర్భంగా వస్తుందని ఊహించలేదని భావోద్వేగానికి గురయ్యారు. సమావేశానికి పూర్వ విద్యార్థుల కమిటి, కళాశాల అధ్యాపకులు గంగిరెడ్డి, రమణారెడ్డి, సంజీవరెడ్డి, సుబ్బయ్య, క్రిష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శంకర్ నేత్రాలయంవారిచే ఉచిత కంటి పరీక్షలు

మదనపల్లెక్రైం, మే 28 ప్రభాతవార్త :

మదనపల్లెలోని స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం శంకర్ నేత్రా లయం వారిచే ఉచిత కంటి శిబిరం నిర్వ హించారు. ఈ శిబిరంలో పట్టణ ప్రజలే కాకుండా రూరల్ ప్రాంత ప్రజలు కూడా పాల్గొని కంటి పరీక్షలు చేయించు కొన్నారు. ఈ క్యాంపులో పాల్గొన్న వృద్దులు, కంటి చూపు మందగించినవారు, శుక్లాలు, వంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. మిగిలిన వారికి కంటి మందులు, కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ క్యాంపుకు వచ్చిన వారికి మద్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో శంకర్ నేత్రాలయ డాక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా వలసదేవర

రామసముద్రం, మే 28 ప్రభాతవార్త :

మండలంలో ఉలపాడు పంచాయతీ నరసాపురం గ్రామం లో కనివిని ఎరగని రీతిలో అత్యంత వైభవంగా ఆదివారం గ్రామంలో వసల దేవర నిర్వ హించారు. ఈ గ్రామంలో చిన్న పిల్లల నుంచి వృద్దుల వలసదేవరతో సంతో షాన్ని వెల్ల బుచ్చారు. మహిళలు ఉపావాసాలతో కొత్త బట్టలు దరించి భక్తిశ్రద్ధ లతో కొంత గంపలు తెప్పించి వాటిని పూజించి తీసుకొని గ్రామంలో ఉన్న మహిళ లందరూ ఓ వనానికి వెళ్ళారు. కార్యక్రమం జాతర మందురోజు చేయ నున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

ఘనంగా ఎన్‌టిఆర్ జన్మదిన వేడుకలు

రామసముద్రం, మే 28 ప్రభాతవార్త:

మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జన్మదినాన్ని ఆదివారం ఘనం గా మండల టిడిపి నాయకులు విజయగౌడ్ ఆధ్వర్యంలో జరిగాయి. నందమూరి తారక రామారావు జయంతి వేడుక ల్లో భాగంగా ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి కార్యకర్తలు, ప్రజలు పంచుకుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేవ్ లో ఎన్నో సంక్షేమ పథకాలు కల్పించిన ఘనత ఆ మహానాయకునికే దక్కుతుందన్నారు. ఎప్పటికి, ఇప్పటికి, మరెప్పటికి యుగపరుషుడని కొనియాడారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, రెడ్డివారిప్రదీప్ రెడ్డి, చిన్నూస్వామి, రాజేష్‌స్వామి, రమణప్ప, మాజీ సర్పంచ్ బందిలి శివప్ప, జనార్థన్, జైకుమార్, శ్రీకాంత్ రమేష్, శివ, మధు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతపురం గంగమ్మకు పూజలు

లక్కిరెడ్డిపల్లె, మే 28, ప్రభాతవార్త:

మండలంలోని అనంతపురం గ్రామం లో వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఏప్రిల్ మాసంలో ప్రతి ఆదివారం భక్తులు గంగమ్మ జాతరకు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పిస్తు న్నారు. ఎండలు మండుతున్నా ప్రాంగణం చుట్టూ చెట్లు ఉండడంతో భక్తులక్కడ సేద తీరి శుద్ధి చేసిన నీటిని భక్తులు ఉపయోగిస్తున్నారు. రవీంద్ర రాజు, ఛైర్మన్ సామల నరసింహారెడ్డి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

రాష్ట్రపతి లేకుండా నూతన పార్లమెంటు భవనం ప్రారంభం

చీకటి దినంగా పాటించి నిరసన తెలిపిన వీసీకే శ్రేణులు

మదనపల్లె, మే 28 ప్రభాతవార్త :

నాడు మహాభారంతలో ద్రౌపదికి జరిగిన అవమానం లాంటిందే, నేటి మోడీ భారంతలో పునరావృతమైందని వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ప్రారంభించాల్సిన నూతన పార్లమెంటు భవనాన్ని ప్రధాని ప్రారంభించడంపై నిరసన వ్యక్తం చేస్తూ వీసీకే పార్టీ శ్రేణులు ఆదివారం స్థానిక బెంగుళూరు రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్ల చొక్కాలు ధరించి నల్లజెండాలు చేతబట్టి నిరసన తెలిపారు. పార్లమెంటు భవనానికి అంబేద్కర్ పేరు పెట్టకపోవడంపై నినరసన వ్యక్తం చేస్తూ బ్లాక్‌డే పాటించాలని వీసీకే జాతీయ అధ్యక్షులు డాక్టర్ తిరుమావళవన్ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపటాటరు. మోదీ పాలనకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఆపార్టీ ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఇదొక చీకటి రోజు అని, బ్రిటీష్ రాణి కాళ్ళు పటుటకొని క్షమాభిక్ష కోరి జీవితాంతం బ్రిటీష్‌వారికి బానిసగా జీవించిన దేశద్రోహి పిరికిపంద సావర్కర్ పుట్టినరోజు నాడు నూతన పార్లమెంటు భవనాన్ని ప్రారంభించి స్వాతంత్ర్య పోరాటానికి ప్రాణాలు తృణప్రాయంగా అర్పించిన లక్షలమంది స్వాతంత్ర్యం సమరయోదులు త్యాగాలను మోడీ ఆప హాస్యం చేశారని తెలిపారు. నూతన పార్లమెంటు భవానినికి అంబేద్కర్ పేరుపెట్టాలని యావత్తు దేశం డిమాండ్ చేస్తున్నా పట్టించుకోకుండా అంబేద్కర్‌ను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో రాజ్యాంగం రాష్ట్రపతి, ప్రధా ని ఈ విధంగా ప్రాధాన్యతాక్రమం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వీసీకే రాష్ట్ర కార్యదర్శి ముత్తాల మోహన్, బాస్ జిల్లా నాయకుడు చాట్ల బయన్న, వీసీకే పార్టీ నాయకులు రాయల్‌సూర్య, గిన్నెల మనోహర్‌రెడ్డి, సొన్ని కంటి రెడ్డప్ప, రవిశంకర్, రెడ్డిప్రసాద్, గంగులప్ప, జివి.రమణ, గంగాధర్ చిన్నా, భార్గవ్, రాజేష్, మోహన్, సయ్యద్ పాల్గొన్నారు.

భారత సైన్యంలో సేవ చేయడం అదృష్టం

– టూరిజం శాఖ డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి

పోరుమామిళ్ళ రూరల్, మే 28ప్రభాతవార్త:

మండలంలోని రాజుపాళెం గ్రామంలో సుబేదార్ వీరంరెడ్డి సాంబ శివారెడ్డి పదవీ విరమణ సందర్భంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో టూరిజం శాఖ రాష్ట్ర డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ భారత దేశ సైన్యంలో సరిహద్దుల్లో పనిచేయడం అది మన ప్రాంతానికే పేరు ప్రఖ్యాతలు అన్నారు. సైన్యంలో ఉండి సేవ చేసేటప్పుడు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొవాల్సిన అవ సరం ఉందన్నారు. ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా త్యాగం చేసే సేవే భారత సైన్యంలో సేవ చేయడమన్నారు. కార్యక్రమంలో కంట్రాక్టర్ పోకల మల్లి కార్జునరెడ్డి, టూరిజం రాష్ట్ర డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సిపి నాయకులు బోడెద్దుల బాల అంకిరెడ్డి, సింగల్ రెడ్డి లక్ష్మీరెడ్డి, పోకల రామసుబ్బారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ శతజయంతి వేడుకలు

పుల్లంపేట, మే 28 ప్రభాతవార్త

పుల్లంపేట మండలం రెడ్డిపల్లె చెరువుకట్ట దగ్గర ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద శతజయంతి వేడుకలను తెలుగు తమ్ముళ్లు ఆదివారం నిర్వహించారు. మండల తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు కాకర్ల చంద్రశేఖర్‌నాయుడు, రెడ్డిపల్లెపేటకు చెందిన బిసి నాయకుల ఆధ్వర్యంలో ఈ వేడుకలను యుగ పురుషుడికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేశారు. అనంతరం మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సంద ర్భంగా చంద్ర శేఖర్‌నాయుడు మాట్లాడుతూ మండలం లో తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుంచి రెడ్డిపల్లెపేట బిసిలు తెలుగుదేశంపార్టీ కోసం ఎనలేని కృషి సేవ చేస్తున్నారని, ఈ శతజయంతి ఉత్సవాలు కూడా వారి ఆధ్వర్యంలో నిర్వ హించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్ యక్రమంలో పలువురు తెలుగు దేశంపార్టీకి చెందిన యువకులు పాల్గొనడం విశేషం.

విదేశాలకు ఎమ్మెల్యే కొరముట్ల

రైల్వేకోడూరు రూరల్, మే 28 ప్రభాతవార్త

రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు శనివారం రాత్రి చెన్నై ఎయిర్‌పోర్టు నుండి యునైటెడ్ కింగ్‌డమ్‌కు కుటుంబ సభ్యులతో బయలుదేరి వెళ్లారు. ముఖ్యంగా తన పెద్దకుమారుడు బిజినెస్‌పై విద్యాభ్యాసం చేస్తున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆయన శనివారం చెన్నై నుండి యునైటెడ్ కింగ్‌డమ్‌కు తరలి వెళ్లారు. అదేకోవలో యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఉన్న ఎన్ఆర్ఐలు అనిల్ కుమార్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, నాగేంద్రరెడ్డి తదితర వైసిపి శ్రేణులు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు దంపతులకు ఘనంగా స్వాగతం పలికారు.

మహానాడుకు నందలూరు టిడిపి నాయకుల సంఘీభావం

నందలూరు, మే 28 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతి పరిధిలో అరవపల్లె నందు మండల టిడిపి నాయకులు రాజమహేంద్రవరం టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమానికి తమ సంఘీభావం తెలిపారు. ఈ సందరన్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ ఆర్‌సిపి అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రజలకు ఏమి జరిగింది లేదన్నారు. రాబోవు రోజుల్లో చంద్రబాబునాయుడు పాలనను ప్రజలు బలంగా కోరుకుంటున్నారని, రాబోవు రోజుల్లో ప్రజలకు మంచిరోజులు వస్తా యని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసిసెల్ నాయకులు తాటి సుబ్బరాయుడు, నందలూరు గ్రామ సర్పంచ్ మోడపోతుల సుభాషిని రాము, మండల ఉపాధ్యక్షులు చామంచి పెంచలయ్య, మునిస్వామి, తుంటి రమణయ్య, మేస్త్రి వెంకటసుబ్బయ్య, ఎంపి రావు, వెంకటయ్య, సుబ్బ రాయుడు, మండల యువ నాయకులు అమర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవింగ్‌లో శిరస్త్రానం, సీటు బెల్టు తప్పని సరి

వాల్మీకిపురం, మే 28 ప్రభాతవార్తః

పట్టణంలో ఎవరన్నా కింటికి తాళాలు వేసి ఊరికి వెళ్తే ఆఇంటి యజ మానులు ముందస్తుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని స్థానిక సీఐ కష్ణయ్య అన్నారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులు ఉన్నందున ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు పోలీసులకు సమాచారం ఇస్తే గస్తీని పెంచుతామన్నారు. డ్రైవర్లందరూ అందరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు శిరస్త్రానం ధరించడం సీటు బెల్టు, లైసెన్సులు, వాహన రికార్డులు దగ్గరుండా లన్నారు. ఎక్కడైనా సాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే నేరుగా తమకు తెలియజేయాలన్నారు. వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామన్నారు. పిల్లలను నీటికుంటల వద్దకు పంపకూడదని విజ్ఞప్తి చేశారు.

రాజంపేటలో తెలుగుదేశం జెండా ఎగరాలి

జగన్‌రాజును సన్మానించిన చంద్రబాబు

రాజంపేట అర్బన్, మే 28 ప్రభాతవార్త

రాజంపేట నియోజక వర్గంలో వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ జెండా ఎగిరేలా కష్టపడి పని చేయాలని తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశిం చారు. మహానాడులో ఆదివారం జగన్‌మోహన్‌రాజును జ్ఞాపిక తో పార్టీ అధినేత సన్మానించారు. పార్టీకి 25 లక్షల రూపాయలు విరాళాన్ని జగన్ మోహన్‌రాజు అందించారు. ఈ మేరకు ప్రధాన వేదికపై విరాళాలు అందించిన నేతలను చంద్రబాబు సత్కరించారు. అదేవిధంగా రాజంపేట నియో జకవర్గ సీనియర్ నేత జగన్‌రాజును కూడా సన్మానించి వచ్చే ఎన్నికల నాటికి పార్టీ రాజంపేటలో గెలు పొందేలా కష్టపడి పనిచేయాలని సూచించారు. నియోజక వర్గవ్యాప్తంగా పర్య టించి పార్టీశ్రేణుల్లో చైతన్యం తీసుకుని వచ్చేలా చూడాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. అంతకుముందు పార్టీ అధినేత ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విందుకు జగన్‌రాజును ఆహ్వానించారు.

అర్కటవేములలో వైభవంగా గంగజాతర

రాజుపాళెం,మే28,ప్రభాతవార్త.

మండల పరిధిలోని అర్కట వేముల గ్రామంలో ఆదివారం గ్రామ దేవత గంగమ్మ జాతర వైభవంగా నిర్వహించారు. గంగమ్మ ఆలయంలో దేవత ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనిమిచ్చారు. భక్తులు కుటుంబసమేతంగా గంగమ్మను దర్శించుకొని తమకోర్కెలు తీర్చాలంటూ భోనాలు సమర్పించి, పూజలు నిర్వహించారు. గ్రామంలో స్వాగత తోరనాలు ప్రత్యేక అలంకరణగా నిలిచాయి. జాతరను పురష్కరించుకొని వృషభరాజములకు బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈపోటీలలో ప్రొద్దుటూరుకు చెందిన మార్తల చంద్రఓబులరెడ్డి ఎద్దులు మొదటి బహుమతి దక్కించుకొన్నాయి వారికి రూ.లక్షా 16లు నగదును కార్య నిర్వాహకులు అందించారు. రెండవ బహుమతి రూ.70 వేలు తెలంగాణకు చెందిన హుజూర్‌నగర్‌కు చెందిన సురేంధర్‌రెడ్డి ఎద్దులకు దక్కినది.అర్కటవేముల గ్రామంలో రెండు రోజులుగా జాతర సంబరాలు, బందు మిత్రులతో కోలాహలం ఇంటింట కనిపించినది. ఈ జాతరను ఆవుల పబ్బంగా చెప్పుకొంటారు. గంగమ్మ కథను కళాకారులు చెప్పటం, ఒంటికొమ్ము బొల్లావు ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.

మైనారిటీల అభ్యున్నతి సీఎం జగన్ ధ్యేయం

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం, మే 28 ప్రభాతవార్తః

ముస్లీం మైనారిటీల అభ్యున్నతి సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయం అని రాష్ట్ర అటవీ, విద్యుత్‌శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం పుంగనూరు పర్యటన సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని రాష్ట్ర ఊర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, పీలేరు సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా , జిల్లా వక్ఫ్‌బోర్డు కమిటీ అధ్యక్షులు కరీముల్లాలు కలిసి హజ్ యాత్రికుల సమస్యల పరిష్కారానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం పట్ల కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హజ్ యాత్రికులపై అదనంగా ఎలాంటి భారం పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే ఆభారాన్ని భరిస్తుందని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద మనసుతో అంగీకరించి వెలుసుబాటు కల్పించారన్నారు. ముస్లీం మైనారిటీలకు వైసీపీ ప్రభుత్వం ఆధ్యా త్మిక పరంగాను, సామాజికంగాను, అన్ని విదాల చేయూతనిస్తోందని తెలిపారు. మైనారిటీలు చంద్రబాబును నమ్మే పరిస్తితి లేదన్నారని అయితే మైనారిటీలు చంద్రబాబును నమ్మే పరిస్తితిలో లేరన్నారు. దివంగత సీఎం రాజశేఖర్‌రెడ్డి బాటలోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముస్లీం మైనారిటీల అభ్యున్నతికి అంకిత భావంతో కషి చేస్తున్నారని ఈనేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలు సీఎం జగన్‌కు అండగా వెన్నుదన్నుగా నిలుస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు జిలానీ సాహెబ్ ఆబిద్ ఫయాజ్, సాదిక్, హజరత్ , మౌలానా పాల్గొన్నారు.

వైభవంగా శ్రీనల్లవీర గంగాభవాని అమ్మవారి జాతర చాటింపు

వాల్మీకిపురం, మే 28 ప్రభాతవార్తః

పట్టణంలో వెలసిన శ్రీనల్లవీర గంగాభవాని అమ్మవారి జాతర ఆదివారం చాటింపుతో ప్రారంభ మైంది. అమ్మవారికి ఉదయం సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమై తదుపరి జలాభిషేకం, పంచామతాభిషేకం, అర్చన, తోమాలసేవ, కుంకుమార్చన తదితర కార్యక్రమాలన్నీ అర్చకులు వేదమంత్రోచ్చా రణల మద్య నిర్వహించారు. మంగళ వాయిద్యాల మద్య శక్తిమాత మాల ధారణ చేసిన భక్తులు, స్థానికులు మట్టి కుండలో పవిత్రంగా గంగా జలాలను తీసుకెళ్లి నడివీధి గంగమ్మలకు అభిషేకించారు. పట్టణంలో రెండు ప్రాంతాలలో వెలసిన నడివీది గంగమ్మలకు 101 మట్ట కుండలతో తీసుకొచ్చిన గంగా జలాలతో అభిషేకించారు. జాతర మహోత్సవాలు వైభవంగా ప్రారంభమైయ్యాయి. కార్యక్రమంలో ఆలయ అర్చ కులు జనార్ధనస్వామి, అభివద్ధి కమిటీ ఛైర్మన్ రెడ్డి రామ్‌కుమార్‌రెడ్డి, ధర్మకర్త తబ్బులు ఆనందశెట్టి, సభ్యులు బలరాం, నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణుల సాంస్కతిక కార్యక్రమాలను విస్తతం చేయాలి

పీలేరు, మే 28 ప్రభాతవార్తః

నాయి బ్రాహ్మణుల సాంస్కతిక కార్యక్రమాలను విస్తతం చేయడమే సంఘం యొక్క లక్ష్యమని నాయి బ్రాహ్మణ సాంస్కతిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గుడిబండ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం పీలేరు పట్టణంలో ఏర్పాటుచేసిన పీలేరు డివిజన్ కార్యవర్గ సమావేశంలో అతిథిగా పాల్గొని నాయి బ్రాహ్మణ సాం స్కతిక సంక్షేమ సంఘ ఉన్నతికి చేపట్టవలసిన కార్యక్రమాలను గురించి దిశా నిర్దేశం చేశారు. నాయిబ్రాహ్మణ సాంస్కతిక సంక్షేమ సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నాయి బ్రాహ్మణ సాంస్కతిక సంక్షేమ సంఘం అభివద్ధి కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా అమలు పరచడానికి జిల్లా కార్యవర్గ సభ్యులకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈసందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ పీలేరు డివిజన్ వ్యాప్తంగా ఉన్న నాయి బ్రాహ్మణులు ప్రయివేటు, ప్రభుత్వ ఉద్యోగులందరికి సభ్యత్వం నమోదుచేసుకోవాలన్నారు. నాయిబ్రాహ్మణులు అభివద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సాంస్కతిక సంక్షేమ సంఘం పీలేరు డివిజన్ నాయకులు వేణుగోపాల్, భాస్కర్, శెట్టిపల్లె శంకర్, నాగరాజు పాల్గొన్నారు.

నేడు వాలంటీర్లకు వందనం..

పెండ్లిమర్రి, మే 28, ప్రభాతవార్త:

వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి చేతుల మీదుగా వాలంటీర్లకు పురస్కారాలు ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్ల సేవలను గుర్తించి వారికి పురస్కారాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

చాగలేరులో నేటి నుండి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు

పులివెందుల, మే 28, ప్రభాతవార్త ః

వేముల మండలంలోని చాగలేరులో సోమవారం నుండి సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. సోమ మంగళ, బుధవారాల్లో నిర్వహించే ఈ వేడుకలకు భక్తాదులు తరలి రావాలని కోరారు. బుధవారం విగ్రహ ప్రతిష్ఠ అనంతరం దేశపు ఎద్దులచే బండలాగుడు పోటీలు, మధ్యాహ్నం నుండి అన్నదానం, రాత్రి బ్రహ్మంగారి జీవితచరిత్ర పౌరాణిక నాటక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

పులివెందుల, మే 28, ప్రభాతవార్త ః

పులివెందుల శిల్పారామంలో ఆదివారం సాయంత్రం సమ్మర్‌క్యాంప్ ముగింపు వేడుక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. బావర్చి రెస్టారెర్ ఆర్థిక సౌజన్యంతో యువరాజ డ్యాన్సింగ్ స్కూల్ శిష్య బృందంచే జానపద, శాస్త్రీయ, వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకుడు యువకిషోర్, బావర్చి రెస్టారెంట్ శ్రీకాంత్, పరిపాలనాధికారి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఆనంద నిలయంలో వృద్ధులకు అన్నదానం

ఓబులవారిపల్లె, మే 28, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం లోని పెద్దఓరంపాడు పంచాయతీలో ఉన్న జీవన జ్యోతి ఆనంద నిలయంలో పుల్లంపేట మండలం కృష్ణంపల్లి గ్రామా నికి చెందిన యలమనేని చంద్ర ఆదిత్య పుట్టిన రోజు సందర్భం గా వృద్దులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చంద్ర ఆదిత్య తల్లిదండ్రులు మాట్లాడుతూ వృద్దులకు అనాథలకు అన్నం పెట్టి ఆదుకోవడం ఎంతో పుణ్యమని ఇలాంటి మంచి కార్యక్రమాలు చేసి అనాథలను ఆదుకొని దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఆశ్రమం వైస్ ఛైర్మన్ రమణ, బీహార్ ఛైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి, తల్లిదండ్రులు శివశంకర్, సుజాత పాల్గొన్నారు.

పుస్తక పఠనం పెంచుకోవాలి

దువ్వూరు, మే 28, ప్రభాతవార్త

యుగ పురుషుడు ఎన్టీఆర్

– రాజమండ్రి ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలలో వి.ఎస్.అమీర్‌బాబు

కడప వైద్యవిభాగం, మే 28, ప్రభాతవార్త:

యుగ పురుషుడు ఎన్టీఆర్ అని రాజమండ్రిలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా కడప నియోజక వర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేక్ కటింగ్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తల్లి గ్రామం పొట్టిపాడు గ్రామంలో శత జయంతి ఉత్సవాలలో పాల్గొనేందుకు గ్రామ నాయకులు, కార్యకర్తలు నన్ను ఆహ్వానించడం ఆనందంగా అన్నారు. తెదేపా స్థాపించిన 9 నెలల్లోనే అధికారం లోకి తెచ్చి గిన్నీస్ ఆఫ్ ది వరల్డ్ రికార్డు సృష్టించం అన్న గారికే సాధ్యమన్నారు. చలన చిత్ర పరిశ్రమలో ఆయన పాత్ర అమోఘమన్నారు. రాజకీయంలోకి అడుగిడి రెండు రూపాయలకే కేజీ బియ్యం రైతులకు ఉచిత కరెంటు, స్త్రీలకు సమాన హక్కు, పేదవారికి పక్కా గృహాలు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కడప నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయ కుమార్, తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కోయిలకుంట్ల శ్రీనివాసులు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమ్మలపాటి సుబ్బరాయుడు, స్థానిక ప్రజజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మణికంఠ, సురేష్, మహ్మద్, నాగయ్య పాల్గొన్నారు.

ఎన్టీఆర్ శత జయంతిలో ఆమూరి బాలదాసు

కడప వైద్యవిభాగం, మే 28, ప్రభాతవార్త:

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా కడపలోని స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి తెదేపా జిల్లా అధికార ప్రతినిధి సీనియర్ దళిత నాయకులు ఆమూరు బాలదాసు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా భారత రాజకీయాలలో జాతీయ భావాలు కలిగిన పార్టీగా గుర్తింపు తెచ్చి దేశానికి అన్నం పెట్టే రతన్నకు వ్యవసాయంపై 5.5 శాతం రాయితీ ఇచ్చి రుణ భారాన్ని తగ్గించడం హంద్రీ నీవా ప్రాజెక్టుకు రూపకల్పన చేసి రాయలసీమ నాలుగు జిల్లాలో ఆరు లక్షల ఎకరాలను సాగునీరు అందించి వ్యయవసాయ భూమి సస్యశ్యామలం చేసి 33 లక్షల మందికి తాగునీరు అందించిన రైతు బాంధవుడు ఎన్టీఆర్ అని కొని యాడారు. ఆయన రాజకీయ మేధావని ఆయన సంక్షేమ పథకాల ఆదర్శనీయ మన్నారు. కార్యక్రమంలో టీడీపీ నగర మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇమ్రాన్, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

మహానాడులో పాల్గొన్న టీడీపీ 44వ డివిజన్ ఇన్‌ఛార్జి ఖాజాపీర్

కడప వైద్యవిభాగం, మే 28, ప్రభాతవార్త:

తెదేపా ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా జరుగుతున్న ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు ఆదివారం రాజ మహేంద్రవరంలో టీడీపీ 44వ డివిజన్ ఇన్‌ఛార్జి ఖాజాపీర్, జిలానీ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెదేపా నిర్వహిస్తున్న మహానాడు ఉత్సవాలు తెదేపా నాయకులు కార్య కర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నూతన ఉత్తేజం తీసుకొచ్చే విధంగా నిర్వహిం చడం జరిగిందన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిగా చూడాలని కోరిక ప్రతి కార్యకర్తలో నూతన ఉత్తేజం ఉప్పొంగినట్లు కనపడుతోందన్నారు.

రాజకీయ చైతన్యానికి నాంది పలికిన యుగపురుషుడు ఎన్టీఆర్

కడప వైద్యవిభాగం, మే 28, ప్రభాతవార్త:

తెదేపా వ్యవస్థాపకుడు జనంలో రాజకీయ చైతన్యానికి నాంది పలికి పాల కులను ప్రశ్నించే హక్కునూ, ధైర్యాన్ని సామన్యుడికిచ్చిన చరితుడు, యుగ పురుషుడు నందమూరి తారక రామారావు అని ఆయన శత జయంతి సందర్భంగా నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో 38వ డివిజన్ ఆదిల్, 39వ డివిజన్ ఆరిఫ్, కొండా సుబ్బయ్య, గౌస్‌పీర్, జనార్దన్ రెడ్డి, రాయల్ జాకీర్, ఆదిల్ మిత్రులు వసీం, ఎజాస్, నయీం, నిజాం, షబో, అబ్దుల్, ముబీర్, అఫ్రీది, షోయబ్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు, అమీర్‌బాబు అభిమానులు పాల్గొన్నారు.

ఆసుపత్రులపై దాడుల నిరోధానికి చట్టాలు అత్యవసరం

ఐఎంఏ రాష్ట్రశాఖ అధ్యక్షులు డాక్టర్ రవిక్రిష్ణ

మదనపల్లె, మే 28 ప్రభాతవార్త :

వైద్యులు, ఆసుపత్రులపై దాడుల నిరోదానికి కఠిన చట్టాలు అత్యవసరమని ఐఎంఏ రాష్ట్రశాఖ అధ్యక్షులు డాక్టర్ రవి క్రిష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఏవి.సుబ్బారెడ్డిలు తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ భారతీయ వైద్యసంఘం(ఇండియన్ మెడికల్ అసోసియేషన్) ప్రపంచంలోనే అతిపెద్ద వృత్తి సంఘం అన్నారు. ఇటీవల ఆసుపత్రులపై, వైద్యులపై బౌతిక దాడులు దేశవ్యాప్తంగా పెరిగిపోతున్నాయని వాటిని నివారించి వైద్యులు తమ వైద్యసేవలు నిర్భయంగా స్వేచ్ఛగా ప్రశాంతవాతావరణంలో అందించేలా ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో వైద్యరక్షన చట్టంలో సవరణలు చేసి కనీస కారాగారశిక్ష ఏడు సంవత్సరాలకు మార్చి కనీస చర్యలు తీసుకురావడానికి చట్టాలను తీసుకురావా లన్నారు. ఆసుపత్రుల్లో రోగులు చనిపోయిన సందర్భాల్లో చికిత్సల్లో లోపాలపై వైద్యులపై నిర్లక్ష్య కేసులు నమోదు చేసి సమయంలో సుప్రీంకోర్టు తీర్పును పరిగణలోకి తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తూ ఆరోగ్య శ్రీ పరిధిని మరింత విస్తృతం చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ బకాయిలను పూర్తి స్థాయిలో త్వరితగతిన చెల్లించాలన్నారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించడం కోసం శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. సమావేశంలో పట్టణశాఖ కార్యదర్శి ప్రశాంతగుప్త, వైద్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌టిఆర్ శతజయంతి వేడుకలు

మదనపల్లె, మే 28 ప్రభాతవార్త :



పట్టణంలో ఆదివారం దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి. రామారావు శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్‌టిఆర్ సర్కిల్‌లో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు జోలిపాలెం భవాని ప్రసాద్, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ఎ.మస్తాన్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ఎన్‌టి రామారావు ఏన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఆయన సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. సమాజాభివృద్ధికి ఆయన చేసిన సేవలు అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నీలకంఠ, బండినాగరాజు, ఆంజి నేయులు, పట్టణ ఉపాధ్యక్షులు ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా ఎగువ గిండి గంగమ్మ జాతర

తంబళ్లపల్లె, మే 28, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె పంచాయతీ పరిధిలోని ఎగువ గిండి గంగమ్మ జాతర ఆదివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గంగమ్మకు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. ఉదయం పంచాయతీలోని వందలాది మంది మహిళలు గంగమ్మకు దీలు బాణాలు, పొంగళ్లతో ఆలయ ప్రదక్షిణ చేసి అమ్మవారికి సమర్పించారు. గంగమ్మను పంచాయతీలోని గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక వాయిద్యాలు, చెక్క భజనలు, బోలాటాలు, పిల్లనగ్రోవి వాయిద్యాలు, పోతులరాజు విన్యాసాలతో ఊరేగింపు జరిగింది. ఆలయాన్ని మండల వైకాపా నాయకుడు బెంగళూరు, మల్లి అలియాస్ నల్లగుండ్ల మల్లికార్జునరెడ్డి, హేమావతి దంపతులు ప్రత్యేక పుష్పాలంకరణ, విద్యుత్తు దీపాలంకరణ ఏర్పాటు చేశారు. రాత్రికి గిండి గంగమ్మ జాతర సందర్భంగా పెద్దఎత్తున చాందిని బండ్ల మెరవణిలు, ప్రత్యేక బాణాసంచా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పదోన్నతులు మ్యానువల్‌గా నిర్వహించాలి

– ఫ్యాప్టో జిల్లా సెక్రటరీ జనరల్ మహమ్మద్ ఇర్షాద్ డిమాండ్

కడప ఎడ్యుకేషన్, మే 28, ప్రభాతవార్త:

ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న పదోన్నతులు ఆన్‌లైన్‌లో కాకుండా మ్యానువల్‌గా చేపట్టాలని ఏపీ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) జిల్లా సెక్రటరీ జనరల్ షేక్ హహమ్మద్ ఇర్షాద్ డిమాండ్ ఆదివారం కడపలోని జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ హమమ్మద్ ఇర్షాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్ ప్రకటించడానికి ముందు మే 17వ తేదీ విద్యాశాఖామంత్రి సమక్షంలో అధికారులకు, ఉపాధ్యాయుల సంఘా లకు జరిగిన చర్చలలో బదిలీల అనంతరం ప్రమోషన్లు మ్యానువల్‌గా నిర్వహిస్తామని హామీ ఇచ్చారని అయితే ప్రస్తుతం జరుగుతున్న పదోన్నతుల ప్రక్రియఅందుకు భిన్నంగా ఆన్‌లైన్ ద్వారా నిర్వహించాలని నిర్ణయించడం సరికా దని విమర్శించారు. కార్యక్రమంలో వై.మస్తానయ్య, ఎస్. గుర్రయ్య, ఆర్.అబ్దు ల్లా, ఎస్ఎండీ జాఫర్, రామమోహన్, రామచంద్రారెడ్డి, నాగభూషణం, సుధాకర్‌రెడ్డి, రమణారెడ్డి, చెన్నారెడ్డి, దస్తగిరి, అయ్యవారురెడ్డి, హరికృష్ణ, రవికుమార్, నరసింహమూర్తి, ప్రతాప్, జయరాం, బాలు పాల్గొన్నారు.

పిటియంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు

పెద్దతిప్పసముద్రం మే 28, ప్రభాతవార్త

మండల కేంద్రమైన పిటిఎం స్థానిక బస్టాండ్ వద్ద ఆదివారం రోజున తెలుగుదేశం పార్టీ నాయకులు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ పౌరాణిక చిత్రాలతో పాటు సాంఘిక .జానపద చారిత్రాత్మక చిత్రాల్లో నటించి తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఎన్టీఆర్ నటుడిగా అనే కాకుండా దర్శకుడిగా. నిర్మాతగా .స్టూడియో అధినేతగా అలాగే తెలుగుదేశం పార్టీ స్థాపించి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆనాటి ప్రజలకు ఏదైతే చెప్పారో అదే చేసి చూపించారని గొప్ప మనసున్న ఎన్టీఆర్ ను రాష్ట్ర ప్రజలు అన్నా అని ప్రేమతో పిలుస్తారని పేద ప్రజలే నా దేవుళ్ళు. సమాజమే నా ఆలయం అంటూ ప్రజా సంక్షేమం కోసం కృషి చేశారని స్వర్గీయ నందమూరి తారక రామారావు కోట్లాది మంది ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచారని వారు కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి శివానంద. సింగల్ విండో మాజీ చైర్మన్ కిట్టన్న. కార్యనిర్వాహక కార్యదర్శి మస్తాన్. పూలశెట్టి రమేష్ మాజీ ఎంపీటీసీ చిన్న. గ్రామ అధ్యక్షుడు కత్తి ఆదినారాయణ. బందర్ల వెంకటరమణ.శంకర్ యువసేన నాయకులు రాము. సుధాకర్.రాఘవ. టిడిపి కార్యకర్తలు. అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నేడు 2015లో బదిలీ అయిన ఉపాధ్యాయుల సమావేశం

కడప ఎడ్యుకేషన్, మే 28, ప్రభాతవార్త:

కడపలోని ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో 29వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు 2015లో బదిలీ అయ్యి తాజా బదిలీల్లో తీవ్ర అన్యాయానికి గురవుతున్న ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసినట్లు ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీవీ ప్రసాద్ 2015లో బదిలీ అయిన బాదిత ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, దేవదాస్ గౌస్ బాషా తెలిపారు. సమావేశంలో తమకు జరిగిన నష్టాన్ని చర్చించి న్యాయపరంగా, ప్రత్యక్షంగా పోరాటం చేయడం పై కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. తప్పక ప్రతి బాధిత ఉపాధ్యాయులతో పాటు మద్దతు ఇచ్చే వారు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా ఎన్టీఆర్ జన్మదిన ఉత్సవాలు

కడప వైద్యవిభాగం, మే 28, ప్రభాతవార్త:

కడప నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు జిల్లా ఉపాధ్యక్షుడు కత్తి రవీంద్ర, కడప సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా శత జయంతి ఉత్సవాలు జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ అనేది పేరు కాదు, అది ఒక ప్రభంజనమని ఆయన సినీ రంగంలో రారాజుగా వెలిగారని ఆయనను తెలుగు ప్రజలు గుండెల్లో పెట్టుకొని ఎంతో అభిమానించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి రాయల్, కరీముల్లా, ఇన్‌ఛార్జులు బండి జయశేఖర్, కొంద్రెడ్డి జనార్ధన్‌రెడ్డి, పి.శ్రీనివాసులు, కుంట శివభరత్, షేక్ గౌస్‌పీర్, 28వ డివిజన్ ఆదిల్ ఆరిఫ్, కత్తి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మహానాడులో సంబేపల్లె తెలుగు తమ్ముళ్లు

సంబేపల్లె, మే 28, ప్రభాతవార్త:

తెదేపా వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు శత జయంతి ఉత్సవాలలో భాగంగా రాజ మహేంద్రవరంలో నిర్వహిస్తున్న మహానాడులో సంబేపల్లె మండలానికి చెందిన మాజీ జడ్పీటీసీ మల్లు నరసారెడ్డి ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ నరసారెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు చిన్నరెడ్డి యాదవ్ క్లస్టర్ ఇన్‌ఛార్జి విష్ణువర్ధన్‌రెడ్డిలు మాట్లాడుతూ మహానాడు ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు ఈ రెండింటికీ రాజమహేంద్రవరం వేదిక కానుంది. మహానాడుతో రానున్న ఎన్నికల్లో తెదేపా విజయ ఢంకా మోగిస్తుందన్నారు. నవ్యాంధ్ర రూపకర్త తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సారధ్యంలోనే ఏపీ ప్రగతి సాధ్యపడుతుందని తెలిపారు. అలాగే నారా లోకేష్ యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో గోపీనాథ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, సుబ్బరాజు యాదవ్ నాయక్ తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చుక్కల భూములకు శాశ్వత పరిష్కారం చూపిన ఘనత ముఖ్యమంత్రిదే

ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

చాపాడు మే 28, ప్రభాతవార్త

చుక్కల భూముల చిక్కులకు శాశ్వత పరిష్కారం అందిం చిన ఘనత చరిత్రలో మన ముఖ్యమంత్రి దేనని మైదుకూరు ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వైఎస్ కళ్యాణ మండపం నందు, మండల వ్యాప్తంగా 3755 మంది చుక్కల భూముల రైతులకు,3623 ఎకరాలు, 90 వేల కోట్ల రూపాయల విలువ కలిగిన 1916 వ సంవత్సరం నుండి నిషేధిత జాబితాలో ఉన్న చుక్కల భూము లను జీవో నెంబర్ 152 ద్వారా విముక్తి కల్పించడం అన్నారు. గతంలో ఈ భూములు కలిగిన రైతులు అమ్ముకోవాలన్నా, బ్యాంకు ద్వారా రుణాలు పొందాలన్నా వెసలు బాటు లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చుక్కల భూములు కలిగిన రైతులుసమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో ఉన్నత స్థాయిలో అధ్యయనం చేసి చుక్కల భూముల చిక్కులకు శాశ్వత పరిష్కారం అందించడంతో రాష్ట్ర వ్యాప్తంగా 2.06 లక్షల మంది రైతులకు ఊరట కలిగిందన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ మాట్లాడుతూ విలువల్లేని భూములకు విలువ తెచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి దేనిని కొనియాడారు. అనంతరం లబ్దిదారు లకు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు. మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమన్నారాయణ రెడ్డి. చాపాడు మండల అధ్యక్షుడు .టి. లక్ష్మయ్య.. వేమారెడ్డి. తహసీ ల్దార్ సుభాని. ఎంపీడీవో శ్రీధర్ నాయుడు. ఎంఈఓ రవిశంకర్. అన్నవరం రామ్మోహన్ రెడ్డి. పివిఆర్ కర్ష్ణక్షన్ ఎండి వెంకటరమణారెడ్డి .రెవిన్యూ సిబ్బంది వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

దిగువ రాచపల్లెలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు

వీరబల్లి మే 28, ప్రభాతవార్త

సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు చేర్చి తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించిన ఎన్టీఆర్ యుగపురుషుడని టిడిపి వీరబల్లి మండల ప్రధాన కార్యదర్శి తోళ్ళ సురేంద్ర అన్నారు. ఆదివారం దిగువరాచ పల్లె గ్రామంలోని రాచపల్లెలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోళ్ళ సురేంద్ర ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంధర్భంగా టిడిపి కార్యకర్తలు, నాయకులు కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సంధర్భంగా టిడిపి వీరబల్లి మండల ప్రధాన కార్యదర్శి తోళ్ళ సురేంద్ర, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు చెంగా నాగసుబ్బమ్మ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు రాజకీయ నాయకుడిగా, సినీ నటుడిగా తనకంటూ ప్రత్యే కతను చాటుకున్న మహనీయులని కొనియాడారు. రాష్ట్రం అభివృద్ధి చెందా లన్నా, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలంటే రానున్న ఎన్నికలల్లో టిడిపి ని భారీ మెజారిటీ తో గెలిపించి మరోమారు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి గ్రామకమిటీ అధ్యక్షుడు పద్మరాజు ప్రసాద్ రాజు, మండల మైనారిటీ నాయకులు షేక్.సలీం, బీసీ సీనియర్ నాయకులు సుబ్బరాయుడు, రామాంజులు, తెలుగుయువత నాయకులు చెన్నూరి వెంకటరమణ, అంజి, రామరాజు, రవిశంకర్ రాజు, మైనారిటీ నాయకులు అర్షద్, మహమ్మద్ అలీ పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి

జమ్మలమడుగు, మే 28, ప్రభాతవార్త:

జమ్మలమడుగు ఆర్టీసీ బస్టాండు ఎదురుగా నూతన తెదేపా కార్యాలయంలో ఎన్టీఆర్ శత జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ శివనాథ్‌రెడ్డి ముందుగా ఎన్టీ రామారావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎన్టీ రామారావు జయంతి సందర్భంగా కేక్ కటింగ్ చేయడం జరిగింది. మైలవరం పెద్దముడియం, జమ్మలమడుగు రూరల్, జమ్మలమడుగు అర్బన్ తెదేపా నాయకులు, కార్యకర్తలు దేవగుడి అభిమానులతో ఈనెల 30వ తేదీన జమ్మలమడుగులో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర జమ్మలమడఉగులో జరగనున్న బహిరంగ సభ గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మూడు మండలాల అధ్యక్షులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు జాతికి ఆదర్శ ప్రాయుడు ఎన్టీఆర్

– మండల కన్వీనర్ రెడ్డప్పరెడ్డి

తంబళ్లపల్లె, మే 28, ప్రభాతవార్త:

యువత ప్రపంచంలోని తెలుగు జాతికి మాజీ దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆదర్శ ప్రాయుడని మండల టీడీపీ కన్వీనర్ రెడ్డప్పరెడ్డి కొనియాడారు. ఆదివారం స్వర్గీయ ఎన్టీఆర్ శత జయంతి మండల కేంద్రంలో తెదేపా నాయకులు జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు క్రాస్ రోడ్డులో ఎన్టీఆర్ సర్కిల్లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎన్టీఆర్ సినీ చక్రవర్తిగా తెదేపా వ్యవస్థాప కుడిగా తెలుగుజాతి గల్లీ నుంచి దిల్లీ స్థాయికి గర్వ పడేలా పాలన సాగించినట్లు చెప్పారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేసిన ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో నిలిచి పోయాడన్నారు. ఎన్టీఆర్ ఆమర్ రహే, చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలతో హోరెత్తించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యక్షుడు గంగరాజు, గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సాంబ శివ, రామప్ప నాయుడు, మ్యూజికల్ శివ, రెడ్డప్ప, రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ నాగ రత్న, రెడ్డప్ప, బోయిపల్లి శివ, ఎద్దుల వారికోట మధుసూదన్, మాజీ సర్పంచ్ చంద్రనాయక్, పీర్లమాబు, ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సేవాతత్పరులను సత్కరించిన మే ఐ హెల్ప్‌యూ ఫౌండేషన్

ప్రొద్దుటూరు అర్బన్ మే 28, ప్రభాతవార్త

స్థానిక ప్రొద్దుటూరు లోని మేఐహెల్ప్యూ ఫౌండేషన్ అధ్వర్యంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్న సేవాతత్పరు లను ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమములో సేవతత్పరులు అయిన మానవతా స్వచంద సేవా సంస్థ ప్రెసిడెంట్ అయినటువంటి శ్రీనివాసులుని, సంస్థ డ్రైవర్ నజీర్‌ని, యోహాన్‌ని, గ్గాస్ ని,జింకా ప్రసాద్‌ని సత్కరించారు. ఈ కార్య క్రమములో చైర్మన్ మోరే లక్ష్మణ రావు, సీఈవో మల్లికార్జున,శివ సాయినాథ్, అశోక్, భార్గవ్ సాయి, భరత్‌కుమార్ రెడ్డి, సోమ శేఖర్‌రెడ్డి , తిరుపాల్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పద్మశాలీయ అభ్యుదయ సంఘం రజతోత్సవ వేడుకలు

ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల ప్రదానం

ప్రొద్దుటూరు మే 28, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు అభ్యుదయ సంఘం స్థాపించి 25 ఏళ్ల సందర్భంగా సంఘం అధ్యక్షులు వద్ది నరసింహులు ఆధ్వర్యంలో ఆది వారం రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రతి సంవత్సరం లాగానే పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పద్మశాలియ పెద్దల చేతుల మీదుగా నగదు ప్రోత్సాహంతో పాటు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వద్ది నరసింహులు మాట్లాడుతూ ప్రొద్దుటూరు పద్మశాలి అభ్యుదయ సంఘం స్థాపించిన 25 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించే కార్యక్రమం చేపడుతున్నా మన్నారు. ఈ సేవా కార్య క్రమానికి విశిష్ట అతిథులుగా అఖిల భారత పద్మశాలీయ సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి గౌరవ అధ్యక్షులు శ్రీధర్ ఎన్ సుంకూర్వార్ జనరల్ సెక్రెటరీ గడ్డం జగన్నాథం కోశాధికారి కొక్కుల దేవేందర్ రాయలసీమ కోస్తాంధ్ర ప్రాంత పద్మశాలి అధ్యక్షులు తెలంగాణ ఎమ్మెల్సీ ఎల్ రమణ ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి పద్మశాలియ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ జింకా విజయలక్ష్మి మున్సిపల్ చైర్పర్సన్ వేములపల్లి లక్ష్మీదేవి నాగరాజు జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ రంగ జనార్దన్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యతోనే కుటుంబాలు ఆర్థికంగా మెరుగుపడతాయని సూచించారు పద్మశాలియ అభివృద్ధి కోసం ప్రతి

గ్రామదేవత పైనా... ఆదిపత్యమేనా?

ఇదేమి సంప్రదాయం? ఇదెక్కడ సంస్కృతి?? - రాజంపేట బలిజపల్లె గంగజాతరపై ప్రతిష్టంభన!!

ప్రజాప్రతినిధులకు పట్టదు... అధికారులకు గిట్టదా? - భక్తుల మనోభావాలతో చెలగాటం

బలిజపల్లెలో వెలసిన స్వయంబు గంగమ్మతల్లి, ఆదివారం గంగమ్మను దర్శించుకునేందుకు పోటెత్తిన భక్తులు, గత యేడాది జాతరలో గంగమ్మతల్లి

కోరిన కోర్కెలు తీర్చే గ్రామదేవత పండుగకు కొందరు పెద్దల ఆధిపత్యం శాపమైంది. మహిమాన్విత గ్రామదేవతకు వారు గ్రహణంలా పట్టారు. ఎక్కడైనా ఒక పండుగకు కాని, జాతరకు కాని సంస్కృతి, సంప్రదాయాలు ఆనవాయితిగా వస్తాయి. సంస్కృతి, సాంప్రదాయం కచ్చితంగా అమలు చేయకుండా తాము అనుకుంటేనే జాతర లేదంటే పాతర అన్నట్లు వ్యవహరిస్తున్నారు. గ్రామదేవత పైనా ఆధిపత్యం చెలాయిస్తున్నారు. వేలాది మంది భక్తులు వచ్చే ఈ జాతరపై నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు కాని, దేవాదాయశాఖ అధికారులు కాని, స్థానిక అధికారులు కాని కనీసం స్పందించకపోవడం దారుణం. బహుశా ప్రసిద్ధి చెందిన గ్రామదేవతల జాతరకు ఎక్కడా ఇలాంటి దుస్థితి ఉండదేమో? రాయలసీమలోనే ప్రసిద్ధి చెందిన తిరుపతి గంగజాతరను స్వయంగా దగ్గరుండి సారె సమర్పించి లక్షలాది భక్తుల ప్రశంసలు పొందిన తిరుపతి ఎమ్మెల్యే కరుణాకర్‌రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని అయినా రాజంపేట నియోజకవర్గ ప్రజాప్రతినిధులు స్పందిస్తారో లేదో చూద్దాం.

రాజంపేట అర్బన్, మే 28 ప్రభాతవార్త

జిల్లాలోనే రాజంపేట పట్టణం బలిజపల్లెలో జరిగే గంగజాతర ప్రసిద్ధి చెందింది. రాజంపేటతో పాటు పరిసర మండలాల ప్రజలు వేలాదిగా తరలివస్తారు. అనాదిగా బలిజపల్లె గంగజాతరను బలిజపల్లె గ్రామస్థులు, నారపురెడ్డిపల్లె గ్రామస్థులు, తుమ్మల అగ్రహారం వారు సంయుక్తంగా, సాంప్రదాయంగా నిర్వహించేవారు. బలిజపల్లెలో ఆనవాయితిగా కొన్ని కుటుంబాల ఆధ్వర్యంలో జాతరకు అంకురార్పణ, సాంప్రదాయం ప్రకారం సాంగ్యం, సంస్కృతి ప్రకారం కార్యక్రమాలు నిర్వహించడం జరిగేది. ప్రతియేటా శివరాత్రి తర్వాతనే ఎక్కడైనా జాతరలు జరగడం ప్రారంభమవుతాయి. ఎక్కడ కూడా తప్పనిసరిగా గురువారమో, ఆదివారమో జాతర నిర్వహిస్తారు. శివరాత్రి తర్వాత ఒకటో వారమో, రెండో వారమో, ఉగాది తర్వాత ఏదోక వారం నిర్వహించడం జరుగుతూ ఉంటుంది. అయితే రాజంపేటలో మాత్రం తిథులు కూడా చూసి మంచిరోజున గురువారం నాడు జాతర నిర్వహించేవారు. అంతవరకు మంచి పద్ధతే. కాదంటే ఒక క్రమపద్ధతి లేకుండా పోయింది. నిర్ధేశించిన వారం అంటూ చేసేవారు కాదు. ఫలితంగా ప్రతియేటా జాతర ఎప్పుడు జరుగుతుందో కూడా తెలియని దుస్థితి. బహుశా ఇలాంటి పరిస్థితి ఏ చిన్న గ్రామంలో కూడా జాతర విషయంలో సంభవించేదోమో? అందుకు కారణం ప్రతియేటా పక్కాగా జాతర నిర్వహించేందుకు ఒక సంప్రదాయాన్ని ఖరారు చేసేందుకు నియోజకవర్గస్థాయి పెద్దలు కాని, గ్రామ పెద్దలు కాని, పోలీసు అధికారులు కాని, దేవాదాయశాఖ అధికారులు కాని ప్రయత్నించినా పాపాన పోలేదు. ఫలితంగా బలిజపల్లె గంగజాతర కొందరి పెత్తనంగా మారింది. గ్రామదేవతకు వారి ఆధిపత్యం శాపమైంది. తన భక్తుల మనోభావాలను కూడా గ్రామదేవత మన్నించలేని పరిస్థితి నెలకొంది. ఇకనైనా ఈ పరిస్థితి మారాలని రాజంపేట మున్సిపాలిటితో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు. ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పిటిసి ఆకే పాటి అమర్‌నాథ్‌రెడ్డి, డిఎస్‌పి విఎన్‌కె చైతన్య, మున్సిపల్ కమిషనర్, దేవాదాయశాఖ కమిషనర్‌లు గ్రామ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి బలిజపల్లె గంగజాతర ప్రతియేటా జరిగేలా నిర్దిష్టమైన సాంప్రదాయాన్ని ఖరారు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయంలో పట్టువిడుపులు లేకుండా పెత్తనం చేస్తున్న వారి ఆట కట్టించేలా కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. లేదంటే ప్రతియేటా బలిజపల్లె గంగజాతర నిర్వహణ వేలాదిమంది ప్రజలకు పజిల్‌గా మారుతోంది. ఈ పరిస్థితి నుంచి జాతర నిర్వహణ పక్కాగా జరిగేలా చేసేశక్తి ప్రజాప్రతినిధులకు ఉండదా? తమ వర్గం ఆధిపత్యం కోసం ఏస్థాయికైనా వెళ్లే నేతలు వేలాది మంది ప్రజల మనోభావాలను పట్టించుకోకుండా ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తూ గ్రామదేవత అని కూడా చూడకుండా చెలగాటమాడుతున్న వారిపై కఠినంగా నిర్ణయం తీసుకుని జాతర నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

బద్వేలు అర్బన్, మే 28 ప్రభాతవార్త :

బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాలలో (1998-2001) బ్యాచ్ నందు విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని ఆదివారం ఎస్‌బివిఆర్ కళాశాల ఆవరణంలో ఉండే ఆడిటోరియం నందు ఘనంగా నిర్వహించారు. ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి, ఇక్కడే కలిశాం అంటూ ఆ బ్యాచ్‌కు చెందిన సుమారు 70 మంది పూర్వ విద్యార్థులు ఒకరికొకరు గత రోజులను గుర్తుకు తెచ్చుకొని ప్రేమ, ఆప్యాయతగా పలుకరించుకుంటూ అప్పటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంనకు అప్పటి ప్రిన్సిపాల్ వి.వీరారెడ్డితో పాటు ఇతర అధ్యాపకులు రామలక్ష్మీ రెడ్డి, సూరా రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, వెంకట సుబ్బయ్య, రామచంద్రా రెడ్డి, సుబ్బారెడ్డి, వెంకట సుబ్బారెడ్డితో పాటు ప్రస్తుత ఎస్‌బివిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ కత్తెరపల్లె వెంకట సుబ్బారెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల క్రితం తమ కళాశాలలో విద్యా బోధనలు చేసి ప్రతి ఒక్కరూ వివిధ రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవడం చాలా సంతోషకరం అన్నారు. ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి ఒక కళాశాలలో చదువుకొని నేటికి 25 సంవత్సరాలు అయినప్పటికి గతంలో చదివిన రోజులు గుర్తు పెట్టుకొని ఎస్‌బివిఆర్ కళాశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంనకు గురువులను ఆహ్వానించడం అభినందనీయం అన్నారు. అనంతరం ప్రస్తుత ప్రిన్సిపాల్ డా॥ కె.వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎస్‌బివిఆర్ కళాశాలలో విద్యనభ్యసించిన ఎంతో మంది విద్యార్థులు అనేక ఉన్నత శిఖరాలకు చేరుకోవడం జరిగిందన్నారు. ఎస్‌బివిఆర్ కళాశాలకు చెందిన 1998-2001 బ్యాచ్‌కు చెందిన పలువురు విద్యార్థులు నేటికి ప్రేమ, అభిమానాలు పంచుకుంటూ ఇంత కాలం తరువాత అందరూ కలిసి చదువుకున్న కళాశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరు కూడా మరెంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, భగవంతుడు మంచి ఆయురారోగ్యాలు ఇవ్వాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ప్రోగ్రామ్ ఆర్గనైజర్లు మెంటా వెంకట నాగేంద్ర, నీలకంఠా రెడ్డి, సుభాష్ చంద్ర, రాజా రెడ్డి, వెంకట సుబ్బయ్య, ఆర్.వెంకట సుబ్బారెడ్డిలు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి విచ్చేసిన గురువులందరినీ శాలువా, పూలమాలలతో సత్కరించి వారికి పాదాభి వందనాలు చేసి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పూర్వ విద్యార్థులకు అన్ని రకాల వసతులను ముందస్తుగా ఏర్పాటు చేశారు. పూర్వ విద్యార్థులందరూ కలిసి అధ్యాపకులకు దుశ్శాలువా, పూలమాలలతో పాటు వస్త్రాలు, షీల్డ్‌లను బహూకరించారు. పూర్వ విద్యార్థులకు కూడా పలువురికి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బివిఆర్ కళాశాల పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

2015 ఉపాధ్యాయులను ప్రస్తుత బదిలీల నుంచి మినహాయించాలి

- ఎస్‌టీయూ అధ్యక్షులు ఎస్ఎండీ గౌస్

జమ్మలమడుగు, మే 28, ప్రభాతవార్త:

ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీల నుంచి 2015 నవంబరులో పాఠశాలల్లో చేరిన ఉపాధ్యాయులను లాంగ్ స్టాండింగ్ నుంచి మినహాయించాలని రాష్ట్రోపాధ్యాయుడు సంఘం, జమ్మలమడుగు మండలాధ్యక్షులు ఎస్ఎండీ గౌస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2015 ఉపాధ్యాయులు 2015, నవంబరు 1న పాఠశాలలో చేరారు. వారికి ఏడున్నర సంవత్సరాలు మాత్రమే సర్వీసు పూర్తయినప్పటికీ విద్యా సంవత్సరాల పేరుతో వారికి 8 సంవత్సరాలు పూర్తయినట్లుగా ప్రకటించి వారిని తప్పనిసరిగా బదిలీలలోకి చేర్చడం ద్వారా వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. పాత స్టేషన్ పాయింట్ల కేటాయింపులో కూడా నిర్దిష్ట విధానాలను అనుసరించకపోవడం వల్ల ఉపాధ్యాయులకు పాయింట్లు కేటాయింపులో భారీ వ్యత్యాసాలు ఏర్పడ్డాయని, సీనియర్ ఉపాధ్యాయులకు నష్టం జరిగే పరిస్థితి నెలకొందని తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవోలలో జీవో నెం. 187, 47లు విడుదల చేయడం గందరగోళం నెలకొందన్నారు. ప్రభుత్వం ఈ సమస్యలన్నీ పరిష్కరించిన తరువాత బదిలీలు నిర్వహించాలని కోరారు.

బిసిల రక్షణకు అట్రాసిటి అమలు చేయాలి

- అన్నమయ్య జిల్లా బిసి సంఘం అధ్యక్షుడు మల్లికార్జున

గాలివీడు, మే 28ప్రభాతవార్త:

బిసిలపై జరుగుతున్న దాడులు, ధౌర్జన్యాలను అరికట్టేందుకు అట్రాసిటి చట్టాన్ని అమలు పరిచేలా చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా బిసి సంఘం అధ్యక్షుడు సి. మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిల అభ్యున్నతిని సహించలేని కొందరు అగ్రవర్ణాల వారి అనుచిత ప్రవర్తనతో మానసికంగా కుంగదీస్తూ బిసిలపై దాడులకు తెగబడటం బిసిలను ఆత్మరక్షణలో పడవేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో ఎస్సీ, ఎస్టీ తరహాలో అట్రాసిటి చట్టాన్ని బిసిల కులా వారికి కూడా వర్తింపజేసేలా ప్రభుత్వం చట్టం తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మానవత్వం చూపుతున్న మానవత

రాయచోటి, మే 28ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల పట్ల మానవత సంస్థ మానవత్వం చూపుతున్నట్లు అన్నమయ్య జిల్లా టూరిజం అధికారి నాగభూషణం, మట్లి సర్పంచ్ సోమారపు నాగార్జునచారి కొనియాడారు. ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన నెలవారి సమీక్ష సమావేశానికి వీరు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగభూషణం, నాగార్జునాచారిలు మాట్లాడుతూ మానవత సంస్థ కుల మతాలకతీతంగా ధనిక పేద తారతమ్యం లేకుండా పని చేస్తుండడం అభినందనీయమన్నారు. సమావేశంలో మానవతా శాఖ ఛైర్మెన్ అరమాటి శివగంగరెడ్డి మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ, ప్రజలు దాతలు సభ్యులు ముందుకొచ్చి సంస్థకు తోడ్పాటు అందించాలని కోరారు. సమావేశం అనంతరం దుద్యాల గ్రామం మోపురం పల్లెకు చెందిన దొరబాబు అనే అన్నదాతకు జిల్లా డైరెక్టర్ ఆనందరెడ్డి, ఇంకొక రైతుకు మానవత గౌరవ సలహాదారుడు బెల్లం లోకనాథరెడ్డి, ఆర్థిక సహాయంతో రైతులను సన్మానించి 5116 రూపాయలు అందజేశారు. ముఖ్య అతిథులైన నాగభూషణం, నాగార్జునాచారి, గాలివీటి సుదర్శన్‌రెడ్డిలను సన్మానించి మెమేంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా కుటుంబ సభ్యులు భారీగా పాల్గొన్నారు.

ముగిసిన శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు

వైభవంగా స్వామివారికి చక్రస్నానం, పుష్పయాగం

బద్వేలు అర్బన్, మే 28 ప్రభాతవార్త :

శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నవమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజు ఆదివారం తెల్లవారుజామునే ఆలయ అర్చకులు రమేష్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు. అనంతరం అశ్వ వాహన సేవ, తదనంతరం కన్నుల పండువగా స్వామివారికి చక్రస్నానం కార్యక్రమాలను ప్రత్యేక బ్యాండు మేళతాళాల మధ్య నిర్వహించారు. అలాగే సాయంత్రం ధ్వజారోహణం, పుష్పయాగం కార్యక్రమాలను వివిధ రకాల ప్రత్యేక పూలతో స్వామివారికి పుష్పయాగంను శాస్త్రోక్తంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో పట్టణ, పరిసర ప్రాంత ప్రజలందరూ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ బాదిరెడ్డి వెంకటరామి రెడ్డి, ఈవో శివయ్యతో పాటు పలువురు ప్రత్యేక తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ నెల 23 నుండి 28వ తారీఖు వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలను కన్నుల పండువగా నిర్వహించడం పట్ల పలువురు భక్తులు ప్రతిరోజూ స్వామివారిని దర్శించుకుంటూ కాయా కర్పూరం సమర్పించుకొని తమ మ్రొక్కులను తీర్చుకున్నారు. బ్రహ్మోత్సవాలలో చివరి రోజు సందర్భంగా స్వామివారికి పుష్పయాగంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వర్దిరెడ్డి శివారెడ్డి, చిన్ని చెంచురత్నం, జె.అరుణమ్మ, డి.మహేశ్వరి, వి.సుజాత, కె.రమణమ్మ, ఆలయ సిబ్బంది సాంబయ్య, రాజు, కొండయ్య, జయరామి రెడ్డి, చిన్ని సురేష్ బాబు, రాఘవ రెడ్డి, సుబ్బారెడ్డితో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

వేంపల్లె, మే 28, ప్రభాతవార్త ॥

వేంపల్లెలో ఆదివారం దివంగత ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి తెదేపా నాయకులు పివిరమణ, పూలబక్షు, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే తాత స్ఫూర్తితో యువగళం పాదయాత్ర ప్రారంభించి 100రోజులు పూర్తి చేసుకుని మన కడప జిల్లాలో అడుగుపెట్టిన నారా లోకేష్ పాదయాత్రకు జిల్లా వ్యాప్తంగా సంఘీభావం తెలపాలని స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పి.వి.రమణ, పూల అల్లాబకాష్, శ్రీరామ్‌రెడ్డి, ఎద్దులకొండ్రాయుడు, గోవర్ధన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, పక్కీరారెడ్డి, మైనార్టి నాయకులు షేక్ ఇలియాస్, మహబూబ్ షరీఫ్, సుధాకర్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, లాడెన్, బాబాగౌస్, బాలముని, సీనియర్ నాయకులు సంటెన్న, శివయ్య, ఎస్సీ నాయకులు శ్రీనివాసులు, మారుతి తదితరులు పాల్గొన్నారు.

- కారణజన్ముడు ఎన్టీఆర్ ॥ స్వర్గీయ ఎన్టీఆర్ కారణ జన్ముడని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి కొనియాడారు. ఆదివారం ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా తులసిరెడ్డి దంపతులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు జాతి ఔనత్యానికి ఆయన చేసిన సేవల గురించి స్మరించుకున్నారు.

మహానాడులో రితీష్ రెడ్డిని సన్మానించిన చంద్రబాబు

యువనేత రితీష్‌ను సన్మానించిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.

బద్వేలు, మే 28 ప్రభాతవార్త :

రాజమండ్రిలో జరిగిన రెండు రోజులు మహానాడు కార్యక్రమంలో బద్వేలు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు రితీష్ రెడ్డిని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఘనంగా సత్కరించారు. మహానాడులో తన వంతు విరాళంగా రితీష్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో చంద్రబాబు నాయుడు సన్మానిస్తూ జ్ఞాపికను అందజేసి అభినందించారు. తెలుగుదేశం పార్టీ కుటుంబంలో సంవత్సరంలో ఒక పెద్ద మహా పండుగలా మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విశ్వ విఖ్యాత, నట సార్వభౌమ, తెలుగుదేశం పార్టీ రూపకర్త నందమూరి తారక రామారావు జయంతిని కూడా ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో యువ నేత రితీష్ రెడ్డి మాట్లాడుతూ మహానాడు కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని, ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు. ఇప్పటికే వైసీపీ పై వ్యతిరేకత వచ్చిందని, రాబోయే రోజులలో తెలుగుదేశం జెండా ఎగురవేయడం ఖాయం అని రితీష్ రెడ్డి అన్నారు. మహానాడులో తన వంతు సహాయం అందించడం జరిగిందన్నారు.

మంగంపేట లారీలకు వెనుకడోరు వేసుకోక ప్రయాణికులకు ఇక్కట్లు

రైల్వేకోడూరు రూరల్, మే 28 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని మంగంపేట బెరైటీస్‌లో ఉండే లాంగ్ లారీలు వెనుకడోరు వేసుకోకుండా వాహనాన్ని అలాగే నడిపి ప్రయాణికులు పలురకాల ఇక్కట్లకు గురవుతున్నారని బాలికలు ఫిర్యాదు చేస్తున్నారు. ముఖ్యంగా అత్యంత అధిక లోడింగ్‌తో మైనింగ్ లారీల్లో ముగ్గురాళ్లను, కంకరను వేసుకొని వెళుతున్న సందర్భంలో లారీకి వెనుక డోరు వేసుకోకపోవడంతో లారీ లోడింగ్‌లో ఉన్న ముగ్గురాళ్లు రోడ్డుపై పడడంతో వాహనదారులు పలురకాల ఇక్కట్లకు గురవుతున్నారు. అదేకోవలో వేగంగా వెళుతున్న వాహనదారులు ఆ రాళ్ల ద్వారా కొన్ని ప్రమాద సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయని వారు ఆవేదన చెందుతున్నారు. రవాణ శాఖవారు ప్రతిరోజు భారీగా ముగ్గురాళ్లతో వెళుతున్న లారీలను తనిఖీ చేస్తే ఎన్నో ప్రమాదాల నుంచి వాహనదారులను కాపాడవచ్చని స్థానికులు కోరుతున్నారు.

ఏపీ ఎన్ఆర్టీఎస్ సేవలు అభినందనీయం

కడప కార్పొరేషన్, మే 28, ప్రభాతవార్త:

రాఘవయ్య, శోభన్‌బాబు జీవనోపాధి కోసం సముద్రాలలో బోట్లు రిపేరు చేసేందుకు 2018 డిసెంబరులో కువైట్ వెళ్లడం జరిగింది. 2019 జూన్‌లో రాఘవయ్య, శోభన్‌బాబు రోడ్డు దాటుతుండగా దురదృష్టం కొద్దీ కారు ఢీకొనడంతో తలకు గాయమైందని ఏపీ ఎన్ఆర్‌టీఎస్ డైరెక్టర్ ఇలియాస్ బి.హెచ్‌కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డిలు పేర్కొన్నారు. జబీరియా ప్రాంతంలోని ముబాకర్ ఆసుపత్రిలో సుమారు 2 సంవత్సరాల పాటు కోమాలోనే ఉన్నారన్నారు. కోమా నుంచి కోలుకున్నాక 2 సంవత్సరాలు ఆసుపత్రిలో ఉన్నట్లు తెలిపారు. ఆరోగ్యం మెరుగైనందన్నారు. కువైట్ రీజనల్ కోఆర్డినేటర్ నాయని మహేష్‌రెడ్డి రాఘవయ్య, శోభన్ బాబు విషయం భారత రాయభార కార్యాలయ అధికారులు, ఎన్ఆర్టీఎస్ ఛైర్మన్ మేడపాటి వెంకటల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. స్వదేశానికి వెళ్లి ఏర్పాట్లు చేస్తానన్నారని తెలిపారు. ఉచిత భోజనం అందించిన మాధవి హోటల్ యజమాని విజయ్‌కుమార్‌రెడ్డి, ఏపీ ఎన్ఆర్టీఎస్ సభ్యులు, వైకాపా నాయకులు మానవత్వంతో రూ.16వేలు వితరణ ఇచ్చినందుకు రాఘవయ్య, శోభన్‌బాబు సోదరుడు మధుబాబు ధన్యవాదాలు తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఛైర్మన్ మేడపాటి వెంకట్, సీఈవో హేమలత, ఇలియాస్, బాలిరెడ్డి, నాయిని మహేశ్వర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కోకన్వీనర్లు గోవిందు, నాగరాజు, ఎం.వీ నరసారెడ్డి, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు మన్నూర్ చంద్రశేఖర్‌రెడ్డి, సలహాదారులు నాగిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఎ.లాజరాజ్, మీడియా ఇన్‌ఛార్జి పి.సురేష్‌రెడ్డి, రెడ్డయ్య, మణి, గోపాల్‌రెడ్డి, శేఖర్, విజయ్‌రెడ్డి, గడ్డం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పుల్లంపేటలో ఈదురు గాలులు

పుల్లంపేట, మే 28 ప్రభాతవార్త

పుల్లంపేట మండలంలో అప్పయ్యరాజుపేట, టివిఎన్ఆర్ పురం ఇంకా పలువురు గ్రామాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. ఈ ఈదురుగాలులతో ఉన్న మరికొన్ని అరటిచెట్లతో పాటు మామిడికాయలు కూడా నేల రాలిపోయాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నట్టుండి బలమైన ఈదురుగాలులతో తేలికపాటి వర్షం కురవడంతో గతంలో నష్టపోయిన దానికన్నా ఈసారి మరింతగా నష్టం వాటిల్లిందని, గోరుచుట్టుపై రోకటిపోటు వలే రైతన్న పరిస్థితి అయ్యిందన్నారు. టివిఎన్ఆర్‌పురం వద్ద కడప - తిరుపతి హైవే ఆనుకొని రోడ్డుకు అడ్డంగా చెట్టు పడిపోవడంతో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలు వెంటనే చెట్టును తొలగించి రాకపోకలకు అనుకూలంగా ఉండేవిధంగా చేశారు. మొత్తం మీద ఆదివారం సాయంత్రం ఉన్నట్టుండి వీచిన గాలివానతో రైతుకు అపార నష్టం వాటిల్లింది.

అభివృద్ధి పథంలో విశాఖపట్నం కోఆపరేటీవ్ బ్యాంక్ లిమిటెడ్

కడప వైద్యవిభాగం, మే 28, ప్రభాతవార్త:

అభివృద్ధి పథంలో ది విశాఖపట్నం కోఆపరేటీవ్ బ్యాంక్ లిమిటెడ్ నడుస్తోందని ఆ బ్యాంక్ డైరెక్టర్లు జేవీ సత్యనారాయణ మూర్తి, పాల్యం నారాయణ స్వామిలు పేర్కొన్నారు. స్తానిక వైఎస్ఆర్ ఆడిటోరియంలో ది కోఆపరేటీవ్ బ్యాంక్ సభ్యుల మహాసభ కార్యక్రమంలో బ్యాంకు మేనేజరు పి.వెంకట వంశీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ బ్యాంకుకు సంబంధించి సభ్యులతో ఆదివారం సమావేశం నిర్వహించామన్నారు. ఏపీ తెలంగాణలో హెడ్ ఆఫీస్‌తో సహా 50 బ్రాంచ్‌లు ఉన్నాయని తమ బ్యాంకు అభివృద్ధి బాటలో ముందుకు వెళ్తోందని కస్టమర్లకు మంచి సర్వీస్ ఇస్తున్నామని తెలిపారు. 2022-23 సంవత్సరాలకు సంబంధించి బ్యాంక్ ఎదుర్కొన్న పరిస్థితుల గురించి సభ్యులతో చర్చించారు. కడప బ్యాంకు మేనేజర్ వెంకట వంశీ మాట్లాడుతూ బ్యాంకు కార్యకలాపాలు బ్యాంకు ఎదుర్కొన్న పరిస్థితిలు తెలిపారు. ముఖ్యంగా సభ్యులతో సమావేశం నిర్వహించామన్నారు. చిరు వ్యాపారస్థులకు గృహ రుణాలు, ఇళ్లుకొనుగోలు చేసేందుకు రుణాలు వ్యక్తిగత రుణాలు, సామాన్య ప్రజలకు అందరికీ రుణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, బ్యాంకు సభ్యులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆశయాలు చంద్రబాబుతోనే సాధ్యం

- ముస్లిం మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ మహబూబ్ బాష

బద్వేలు అర్బన్, మే 28 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు కలలు కన్న సంక్షేమ రాజ్యం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని టీడీపి సీనియర్ నాయకులు, రాష్ట్ర ముస్లిం మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ మహబూబ్ బాష (బిగ్‌బాస్) పేర్కొన్నారు. ఆదివారం ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా నెల్లూరు రోడ్‌లోని ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పలు వురు నాయకులు, కార్యకర్తలతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముస్లిం మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ మహబూబ్ బాష (బిగ్‌బాస్) మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలు, ఆలోచనలు చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతాయన్నారు. వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాలలో పూర్తిగా విఫలమైందని, నిత్యావసర ధరలు, పన్నులతో సామాన్య మానవులు జీవనం కొనసాగించే పరిస్థితి లేదన్నారు. రాబోవు 2024 ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఖాయం అని, మరో మారు చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రిగా వస్తే రాష్ట్రం అభివృద్ధిపథంలో పయనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొలవలి వేణు గోపాల్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జహంగీర్ బాష, పట్టణ మైనా రిటీ అధ్యక్షులు ఎస్.ఎం.బాష, 13వ వార్డు కౌన్సిలర్ షేక్ హాసన్, సీనియర్ నాయులు షిరాజ్, అలంఫీర్, శివానందరెడ్డి, మస్తాన్, సత్తార్, వల్లాటి దేవ దానంతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా నందమూరి తారక రామారావు 100వ జయంతి

పోరుమామిళ్ళ రూరల్, మే 28ప్రభాతవార్త:

రాజమహేంద్రవరంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తార